




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 128, పేజీలు - 08
శనివారం, సెప్టెంబర్ 7, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ప్రవీణ్ కుమార్ గోల్డెన్ జంప్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో జరుగుతున్న పారా ఒలింపిక్స్ లో భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. పురుషుల హైజంప్ ఈవెంట్లో భారత అథ్లెట్ ప్రవీణ్ కుమార్ పసిడి పతకం సాధించాడు. నోయిడాకు చెందిన 21 ఏళ్ల ప్రవీణ్ కుమార్ హైజంప్ ఫైనల్లో 2.08 మీటర్లతో ప్రథమస్థానంలో నిలిచాడు. ఈ స్వర్ణంతో పారా ఒలింపిక్స్ లో భారత్ ఖాతాలో పసిడి పతకాల సంఖ్య 6కి పెరిగింది. ఇప్పటిదాకా భారత్ పారిస్ పారా ఒలింపిక్స్ పోటీల్లో 6 స్వర్ణాలు, 9 రజతాలు, 11 కాంస్యాల సహా మొత్తం 26 పతకాలు కైవసం చేసుకుంది. కాగా, ప్రవీణ్ కుమార్ ఘనతతో

7లో..

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

**- ఏఐసీసీ అధిష్ఠానం కీలక నిర్ణయం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ నూతన పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. బీసీ వర్గానికి చెందిన నేతకు ఏఐసీసీ అధిష్టానం కీలక పదవి అప్పగించింది. దీంతో బీసీ సంఘాలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడిగా సీఎం రేవంత్ రెడ్డి పదవిలో కాలం జులై 7వ తేదీతో పూర్తైంది. అప్పటి నుంచి కొత్త అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తీవ్ర కసరత్తు చేసింది. ఎట్టకేలకు మహేష్ కుమార్ గౌడ్‌ను పీసీసీ చీఫ్‌గా నియమిస్తూ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, పీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌తో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పోటీ పడ్డారు. అయితే, మహేష్‌కుమార్‌గౌడ్ వైపే అధిష్టానం మొగ్గు చూపింది. ఆయన 2023లో పీసీసీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గానూ కొనసాగుతున్నారు.

### మహేష్ కే పగ్గాలు

బీసీ వర్గానికి చెందిన ప్రస్తుత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీగా ఉన్న బొమ్మ మహేష్ గౌడ్ పేరు టీపీసీసీ అధ్యక్షుడిగా పార్టీ

7లో..

## హస్తం గూటికి మల్లయోధులు

**- అధికారంగా చేరిన వినేష్ ఫొగట్, భజరంగ్ పూనియా**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** హర్యానా ఎన్నికల కోసం కాంగ్రెస్ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఒలంపిక్స్ లో ఫైనల్‌కు చేరి అధిక బరువు కారణంగా అనర్హతకు గురైన వినేష్ ఫోగట్ ను కాంగ్రెస్ లో చేర్చుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఆటకు ఇప్పటికే గుడ్ బై చెప్పిన వినేష్ ఫోగట్ రాజకీయ ఆరంగేట్రం చేయాలని నిర్ణయించుకున్నారు. వినేష్ తో పాటు మరో రెజ్లర్ బజరంగ్ పూనియా కూడా కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ లో చేరుతున్నందున రైల్వేలో ఉన్న ఉద్యోగానికి వినేష్ ఫోగట్ రాజీనామా చేశారు. అక్టోబర్ 5న హర్యానా ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించడానికి కసరత్తు చేస్తోంది. వీరిద్దరికీ టిక్కెట్లు హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంది. అందుకే వీరిద్దరికీ కోరుకున్న చోట నుంచి

7లో..

## ఏపీలో వరదలపై ఒక్క రూపాయి ఇవ్వలేదు

**- కేంద్రం సాయంపై చంద్రబాబు స్పష్టత**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ, తెలంగాణకు రూ.3,300 కోట్ల సాయం ప్రకటించిందని ప్రచారం జరిగింది. వరదలపై కేంద్రం సాయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎందుకంటే, ఇప్పటివరకూ ఏపీలో వరద నష్టంపై కేంద్రానికి నివేదిక పంపించలేదని చంద్రబాబు తెలిపారు. విజయవాడ వరదలపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్రంలో సంభవించిన వరద నష్టంపై నివేదిక తయారుచేశాం, శనివారం ఉదయం (సెప్టెంబర్ 7న) కేంద్రానికి ఏపీ ప్రభుత్వం నివేదిక పంపుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం బుడమేరు, కృష్ణా పరివాహక ప్రాంతంలో చంద్రబాబు ఏరియల్ సర్వే చేశారు. బుడమేరుకి పడిన గండిని పూడ్చే పనులు ముమ్మరం చేశాం. ఇప్పటికే ఆర్మీ కూడా వచ్చిందని, శనివారం నాటికి మూడో గండి పూడ్చే విధంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. 'బుడమేరు బ్రిడ్జి క్లోజ్ చేయాలి. దానివల్ల వచ్చే నీరు ఆగుతుంది. అప్పుడే పనులు సులువుగా చేయవచ్చు. ఆరోరోజు నిర్విరామంగా పనిచేసినా, మళ్లీ వర్షం కారణంగా నీటి ఫ్లో పెరిగింది. దాంతో కొన్ని ప్రాంతాల్లో నీటి పరిమాణం పెరిగింది. చాలా శ్రమించి, సర్వశక్తులు ఒడ్డి.. ఓ

7లో..

## కేసీఆర్ నవగ్రహ మహాయాగం - టార్గెట్ ఫిక్స్..?

- ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్ ప్రత్యేక యాగం
- ఉదయం నుంచే ప్రత్యేక పూజలో కేసీఆర్ దంపతులు
- ఈసారి యాగానికి కారణమేంటన్నదానిపై చర్చ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అంటే కేవలం ఉద్యమనాయకుడు, రాజకీయ నేత మాత్రమే కాదు దేవుడు, వాస్తు లాంటి విషయాలను నమ్మే ఫక్తు ఆధ్యాత్మికుడు కూడా. ఉద్యమ సమయం నుంచి మొదలుపెడితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు కూడా రకరకాల యాగాలు, యజ్ఞాలు, ప్రత్యేక పూజలు చేశారు కేసీఆర్. కాగా ఇప్పుడు మరోసారి ప్రత్యేక యాగం నిర్వహించి మరోసారి చర్చకు తెరలేపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్ ప్రత్యేక నవగ్రహ యాగం నిర్వహించారు. శుక్రవారం (సెప్టెంబర్ 06న) ఉదయం 4 గంటల నుంచే వేద పండితుల ఆధ్వర్యంలో మొదలైన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కేసీఆర్ దంపతులు పాల్గొన్నారు. గతంలోనూ తన ఫాంహౌస్‌లోనే ఆయుధ చండీ యాగం, రాజశ్యామల యాగాలను ఘనంగా నిర్వహించిన కేసీఆర్ ఈసారి నవగ్రహ యాగం నిర్వహించారు. అయితే ఈ యాగంలో ఎమ్మెల్సీ కవిత కూడా పాల్గొన్నట్టు తెలుస్తోంది. కాగా ఇన్ని రోజులు సైలెంట్‌గా ఉన్న గులాబీ బాస్ ఇప్పుడు ఉన్నట్టుండి నవగ్రహ యాగం

7లో..

## జిట్టా బాలకృష్ణ కన్నుమూత

**- రేవంత్, కేసీఆర్ దిగ్భ్రాంతి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్నేత జిట్టా బాలకృష్ణా రెడ్డి కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆయన గత కొద్ది రోజులుగా యశోదా ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. వెంటిలేటర్‌పై ఉన్న జిట్టా బాలకృష్ణా రెడ్డి ఆరోగ్యం విషమించడంతో శుక్రవారం కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భువనగిరి పట్టణ శివారులోని తన ఫాంహౌస్‌లో జిట్టా అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు తెలిసింది. జిట్టా అకాల మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు తదితరులు సంతాపం తెలిపారు.

7లో..

## తప్పనిసరి పరిస్థితుల్లోనే సచివాలయానికి వెళ్లా

**- బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాలను పక్కనపెట్టి తప్పనిసరి పరిస్థితుల్లోనే రాష్ట్ర సచివాలయంలో అడుగుపెట్టినట్లు తెలిపారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. భారీ వర్షాలు, వరదల కారణంగా తెలుగు రాష్ట్రాలు బాగా నష్టపోయాయని తెలిపారు. అన్ని అంశాలు కేంద్రం దృష్టిలో ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం నివేదిక అందిందని చెప్పారు. నివేదికలను పరిశీలించి నిబంధనల ప్రకారం తెలంగాణ, ఏపీకి కేంద్రం సహాయం చేస్తుందని బండి సంజయ్ తెలిపారు. సచివాలయంలో వరదలపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం రేవంత్ రెడ్డి, ఇతరమంత్రులతో కలిసి సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం హోటల్ హరిత ప్లాజాలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు బండి సంజయ్. ఇది రాజకీయాలతో

7లో..

## హైదరాబాద్‌లో విస్కీ ఐస్‌క్రీమ్

*- విద్యార్థులే టార్గెట్‌గా సాగుతున్న వ్యాపారం*

- మత్తు పదార్థాల విక్రయానికి కొత్త ఎత్తుగడలు
- విస్కీతో ఐస్‌క్రీమ్ తయారుచేస్తోన్న ముఠాలు
- టెస్ట్ బాగుందని ఎగబడుతోన్న పిల్లలు, యువత




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చాక్లెట్ రూపంలో గంజాయి సహా మత్తుపదార్థాలను విక్రయిస్తోన్న ముఠాలు.. ఇప్పుడు ఐస్‌క్రీమ్ రూపంలో ఎవరికీ అనుమానం రాకుండా

7లో..

## ఏపీలానే తెలంగాణకు సాయం చేయాలి

**- శివరాజ్ సింగ్ కు రేవంత్ వినతి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శుక్రవారం వరద ప్రభావానికి గురైన ఖమ్మం, పాలేరు, మధిర ప్రాంతాల్లో పర్యటించారు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్చౌహాన్. అనంతరం మరో కేంద్రమంత్రి బండి సంజయ్‌తో కలిసి తెలంగాణ సచివాలయానికి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సాధర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. వరద నష్టంపై సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి కేంద్రమంత్రులు సమీక్షించారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమై, వివిధ జిల్లాల్లో జరిగిన వరద నష్టాన్ని వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. సుమారు రూ.5,438 కోట్ల నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు సీఎం రేవంత్ కేంద్రమంత్రి చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కేంద్ర మంత్రిని రేవంత్ రెడ్డి కోరారు. ఏపీకి ఎలాంటి

7లో..

## గేబియాన్ బుట్టల ద్వారా గండ్లను పూడ్చుతాం



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** బుడమేరు పోటెత్తడంతో విజయవాడలో వరద విలయం సృష్టించింది. వాగుకు గండ్లు పడడంతో పలు ప్రాంతాల, కాలనీలను నీరు ముంచేసింది. ఈ క్రమంలో గండ్లు పూడ్చేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. గత 24 గంటలుగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా బుడమేరు వద్ద పనులను దగ్గరుండీ మరీ పర్యవేక్షిస్తున్నారు. ముంపు నుంచి విజయవాడ నగరం తేరుకునే వరకూ తాను తిరిగి వెళ్లేది లేదంటూ అక్కడే కాల్వగట్లపైనే గడిపారు. గండ్లు పూడ్చేందుకు భారత సైన్యం సైతం రంగంలోకి దిగింది. ఇప్పటికే రెండు గండ్లను

7లో..

# వినాయకుని రాకతో జ్ఞానం, శ్రేయస్సు, ఆశీర్వాదాలు సిద్ధిస్తాయి

## (వినాయక చవితి విశిష్టత)



భారతదేశంలో అత్యంత ఘనంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైనది వినాయక చవితి. భాద్రపధ శుద్ద చవితి మొదలు పది రోజుల పాటు ఊరు వాడ ఎక్కడ చూసినను వినాయకుడి విగ్రహ మండపాలే దర్శనమిస్తాయి. ప్రత్యేక పూజలు, పాటలతో వీధులన్నీ సందడిగా మారి ప్రమథ గణాలకు అధిపతి అయిన వినాయకుడిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు.

వినాయక చవితి సందర్భంగా ప్రజలు వినాయకుడు విగ్రహాన్ని ఇంట్లో ప్రతిష్టించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా తోమ్మిది రోజుల పాటు ఉదయం, సాయంత్రం దీపం ధూప, నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహిస్తారు. అయితే కొందరు మూడు, ఐదు, ఏడు, తొమ్మిది రోజుల పాటు యధాశక్తిగా పూజలు జరిపి తర్వాత వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. వినాయకుడి రాక జ్ఞానం, శ్రేయస్సు, ఆశీర్వాదాలను అందిస్తుంది. వినాయకుడికి ప్రతిరోజు ?భక్తి శ్రద్ధలతో మూడుసార్లు పూజ చేసి దీప ధూప నైవేద్యాలను సమర్పిస్తారు.

### వినాయకుడి కథ

హిందూ పురాణాల ప్రకారం పార్వతీదేవి స్నానానికి నలుగు పెట్టుకుంటు ఆ నలుగుతో వినాయకుడిని రూపొందించి దానికి ప్రాణం పోసింది. స్నానానికి వెళుతు గది బయట కాపలాగా ఉండమని వినాయకుడిని ఆదేశించి వెళ్తుంది. అదే సమయంలో శివుడు గదిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తాడు. కానీ గణేషుడు మాత్రం తన తల్లి లోపలికి ఎవరినీ అనుమతించ వద్దని చెప్పిందని కావున లోనికి పంపించే ప్రసక్తే లేదని, శివుని గురించి తెలియక నిరాకరించాడు. దీంతో ఆగ్రహించిన శివుడు వినాయకుడి శిరస్సును ఛేదిస్తాడు. పార్వతీదేవి తన కుమారుడి గురించి తెలుసుకుని దుఃఖిస్తూ తిరిగి బ్రతికించమని శివుడిని వేడుకుంటుంది. తెగిపడిన తల కోసం ఎంత వెతికినా కనిపించక పోవడంతో ఏనుగు తలను తీసుకొచ్చి వినాయకుడికి పెడతారు. దీంతో అప్పటి నుంచి వినాయకుడు గజాననుడిగా పేరు తెచ్చుకున్నాడు.

### పది రోజులు పూజలు ఎందుకు

వినాయక చవితి సందర్భంగా గణేశుడికి 10 రోజుల పాటు నవరాత్రుల పూజలు నిర్వహిస్తారు. పురాణాల ప్రకారం వినాయకుడు కైలాసం నుంచి భూలోకానికి వచ్చి పది రోజులు మాత్రమే ఉండి వెళ్లాడని భక్తుల విశ్వాసం. భక్తుల నిరంతరం పూజించడం వల్ల వినాయకుడు కైలాసానికి దూరమవుతాడని పార్వతీదేవే పది రోజులపాటు పూజలు అందుకొని రమ్మని చెప్పిందనట్లుగా కథలు ఉన్నాయి. అందువల్ల పది రోజులు పాటు భక్తులు వినాయకుడిని పూజిస్తారు.వినాయక చవితి సందర్భంగా చాలామంది గణేష్ విగ్రహాలను ప్రాణప్రతిష్ట చేసి శాస్త్రోత్తంగా, ఆచారబద్ధంగా పూజలు నిర్వహిస్తారు. విగ్రహంలోకి దైవాన్ని ఆవాహనం చేసి రెండు నుంచి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తు తమ విఘ్నాలను తోలగించమని వేడుకుంటారు. ఇక తమ భక్తికి చిహ్నంగా మోదకం, పూలు, కొబ్బరికాయలు, వెలగపండు, ఇతర వస్తువులను భక్తితో సమర్పిస్తారు. సాయంత్రం వేళలో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పిస్తారు.అనంత చతుర్ధశి అయిన పదవ రోజు పండుగ ముగింపుని సూచిస్తుంది. పది రోజుల పాటు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజించిన వినాయక విగ్రహాలను సమీపంలోని చెరువులు, కుంటలు, నదులు, సరస్సులు లేదా సముద్రం వంటి వాటి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి గణపతి బప్పా మోరియా అంటు నిమజ్జనం చేసి వచ్చే ఏడాది వరకు ఆశీర్వాదం ఇవ్వమని కోరుకుంటారు. ఈ పండుగ భక్తులందరినీ ఐకమత్యం చేస్తోంది. ఎటువంటి తారతమ్యాలు లేకుండా అందరు ఒకే వేదిక పైకి వచ్చి పూజలు చేస్తారు. వినాయకుని రాక, నిష్క్రమణ జీవితం, మరణం, పునర్జన్మ చక్రానికి అద్దం పడుతుందని భక్తుల విశ్వాసం.

### నిమజ్జనం ఎందుకు చేస్తారు

వినాయకుడి ప్రతిమలు చేసేందుకు ఉపయోగించే మట్టిని చెరువుల నుంచి సేకరిస్తారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ మట్టిని సేకరించి వాటితో విగ్రహాలు తయారు చేస్తారు. దీనివల్ల చెరువులో లోతు పెరిగిపోతుంది. ఆ తర్వాత వినాయకుడి ప్రతిమకు 21 పత్రాలతో పూజ చేస్తారు. పది రోజుల తర్వాత ఆ మట్టి విగ్రహాలతో పాటు ఔషధ గుణాలు కలిగిన పత్రులను కూడా నీటిలో కలుపుతారు.(వీటికి ఉన్న ఆయుర్వేద గుణాలు నీటిలో కలుస్తాయి. అలాగే మట్టి కూడా యధా స్థానానికి వెళుతుంది. అందువల్ల ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయని చెబుతారు. అలాగే మట్టితో చేసిన విగ్రహనికి మాత్రమే నవరాత్రులు పూజించేందుకు అర్హత ఉంటుందని ఆ తర్వాత అందులోని దైవత్వం పోతుందని అంటారు. అందువల్లే నవరాత్రుల తర్వాత దుర్గామాత, వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేస్తారు.

### వినాయక చవితి చరిత్ర

1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం హిందూ సమావేశాలపై నిషేధాన్ని విధించింది. దీంతో భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుతో ప్రజల్లో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న వినాయక ఉత్సవాలను మొదటిసారిగా ప్రారంభించి భారతీయుల పూజా మందిరాల్లో మాత్రమే జరిగే గణేష్ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీయమైన ప్రాధాన్యత అందించడంలో అతను చేసిన కృషి అనన్య సామాన్యం.(జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు తొలగించమని వేడుకుంటు వినాయక చవితి రోజు వినాయకుడిని 21 రకాల పత్రాలు ఉపయోగించి పూజిస్తారు. ఆ పత్రాలు, వాటి వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు సిద్ధిస్తాయి. సాధారణంగా దేవుళ్ళకు పూలు, పండ్లు వంటి వాటిని సమర్పిస్తు పూజలు చేస్తారు. కానీ వినాయకుడికి మాత్రం ఏకవింశతి పత్ర పూజ చేస్తారు.ఇది చాలా విశిష్టమైనది. ప్రకృతిలో దొరికే 21 రకాల పత్రాలతో ఈ పూజ జరిపిస్తారు. వినాయకుడి 21 నామాలను స్మరిస్తూ ఈ పత్రాలతో పూజ చేయడం వల్ల విశేషమైన ఫలితాలు లభిస్తాయని భక్తులు నమ్ముతారు. 21 పత్రాలు సమర్పించడం వల్ల ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్తారుఏకవింశత పత్ర పూజలో ఉపయోగించే పత్రాల విశిష్టత

#### మాచీపత్రం

ఆయుర్వేదం ప్రకారం ఇది చర్మ వ్యాధులను తొలగిస్తుంది. అలాగే తలనొప్పిని తగ్గిస్తుంది, నరాలకు బలాన్ని ఇస్తుంది.

#### బృహతీ పత్రం

ఈ పత్రం వాత, పిత్త, కఫాలను తగ్గిస్తుంది. మలబద్ధకం, జ్వరం, చర్మ రోగాలను నయం చేస్తుంది.

#### బిల్వపత్రం

హిందువులకు అత్యంత పవిత్రమైనది బిల్వ పత్రం. దీన్నే మారేడు దళాలు అని కూడా అంటారు. వీటి నుండి వచ్చే గాలిని పీల్చడం వల్ల శ్వాసకోస ఒవ్యాధులు నయమవుతాయి.

#### దుర్వా యుగ్మం

దీన్ని గరిక అంటారు. ఇది మూత్ర సంబంధం వ్యాధులను నయం చేస్తుంది. చర్మ రోగాలను తగ్గిస్తుంది.

#### దత్తూర పత్రం

ఉమ్మెత్త పువ్వులు ఇవి ఊపిరితిత్తుల వ్యాధులను నయం చేస్తుంది.

#### బదరి పత్రం

ఇది కూడా చర్మ వ్యాధులకు మంచి ఔషధంగా పనిచేస్తుంది.

#### తుర్యాపత్రం

శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. తుర్యా పత్రం అంటే తులసి మొక్క. ఈ ఆకులు వాసన పీల్చడం వల్ల జలుబు, దగ్గు వంటి వ్యాధులు నయమవుతాయి.

#### అపామార్గ పత్రం

దగ్గు, ఉబ్బసాన్ని తగ్గిస్తుంది. కడుపు నొప్పి నుంచి బయటపడేస్తుంది.

#### చూతపత్రం

అంటే మామిడి ఆకులు. ఇవి నోటి దుర్వాసన, చిగుళ్ళు, దంత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

#### కరవీర పత్రం

ఇవే గన్నేరు పత్రాలు. చర్మం మీద వచ్చే పుండ్లను తగ్గిస్తుంది.

#### విష్ణుక్రాంత పత్రం

జ్ఞాపక శక్తి పెంచుకునేందుకు, నరాల బలహీనత నుంచి ఉపశమనం పొందేందుకు ఉపయోగిస్తారు. దంత సమస్యలను కూడా తొలగిస్తుంది.

#### దాడిమి పత్రం

ఇవి అజీర్ణవ్యాధులను అరికడుతుంది వాత, పిత్త, కఫాలను తొలగిస్తుంది.

#### దేవదారు పత్రం

శరీరంలోని వేడిని తగ్గించి చల్లదనాన్ని ఇస్తుంది.

#### మరువక పత్రం

ఇది కీళ్ల నొప్పులను తొలగిస్తుంది. అలాగే చెవి, గొంతు సమస్యల నుంచి ఉపశమనం కల్పిస్తుంది. చర్మవ్యాధులను తగ్గిస్తుంది.

#### సింధువార పత్రం

దంతా క్షయాలను తగ్గించేందుకు ఉపయోగిస్తారు.

#### జాజి పత్రం

అజీర్తి, నోటి దుర్వాసనను తొలగిస్తుంది.

#### గండకీ పత్రం

దీన్ని అడవి మల్లె అని కూడా పిలుస్తారు. పైత్యం తొలగిస్తుంది.

#### శమీ పత్రం

అతి సారవ్యాధిని అరికడుతుంది. దంత సమస్యలను తొలగిస్తుంది. జుట్టుకు మంచి చేస్తుంది.

#### అశ్వద్ధ పత్రం

ఇవే రావి ఆకులు. ఈ చెట్టులో త్రిమూర్తులు నివసిస్తారని అంటారు. ఈ ఆకులు అధిక రక్తస్రావాన్ని అరికడతాయి. ఆక్సిజన్ అందిస్తాయి

#### అర్చన పత్రం

గుండె సంబంధిత సమస్యల నుంచి బయట పడేస్తుంది.

#### అర్క పత్రం

శరీరంలోని వేడిని తొలగిస్తుంది. నరాల బలహీనత నుంచి ఉపశమనం కలిగిస్తుంది. చర్మ వ్యాధులను తగ్గిస్తుంది.

ఈ 21 పత్రాలు పూజలో పెట్టడం వల్ల వాటి నుంచి వచ్చే సువాసన మనం పీల్చుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు సిద్ధిస్తాయి. అందుకే వినాయకుడికి చేసే పత్రి పూజకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది.



"వినాయక చవితి శుభాకాంక్షలతో"

# వరద బాధితులకు సహాయం చేసిన కేబుల్ ఆపరేటర్లు

**- కేబుల్ ఆపరేటర్లను అభినందించిన ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల** నంద్యాల కేబుల్ ఆపరేటర్లు నంద్యాల కమ్యూనికేషన్ (సిటీ కేబుల్) , ఎమ్ఆర్ కేబుల్ ఆపరేటర్లు వరద బాధితుల కోసం 400 దుప్పట్లను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో విజయవాడకు పంపించడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వరద బాధితుల కోసం తమ వంతు సహకరించడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ వరద బాధితుల కోసం ఎంతో కొంత సహకరించాలన్నారు . అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతను తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు . ఆపద సమయంలో ఆదుకున్న వ్యక్తి దైవంతో సమానమన్నారు ఇప్పుడు మనకు సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని మన ఆంధ్రప్రదేశ్ ని మనమే అభివృద్ధి చేసుకోవాలన్నారు . అలాగే సీఎం చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు కృషి చేసి వరద బాధితుల కోసం ఎంతో కష్టపడుతున్నారు అన్నారు అలాగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి సహకారం వారు చేస్తున్నారన్నారు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వరద బాధితులను పరామర్శించి వారికి కావాల్సిన సహాయ సహకారాలు చేస్తున్నారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మంచి మనసుతో ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

## విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

- వరద బాధితులు అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది
- చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు అండగా నిలిచేందుకు ముమ్మర చర్యలు
- అవివేకంతోనే జగన్ అర్థంపర్థం లేని ఆరోపణలు
- వరద బీభత్సాన్ని స్వయంగా పరిశీలించిన కేంద్ర బృందం

**విజయవాడ :** విజయవాడలో బుడమేరు ఉగ్రరూపంతో ముంపుకు గురై తీవ్ర నష్టాన్ని చవిచూసిన బాధితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ భరోసా ఇచ్చారు. శుక్రవారం అజిత్ సింగ్ నగర్ లో వరద బీభత్సంతో ఐదవ రోజు కూడా ఇంకా నీట మునిగిన ప్రాంతాలలో మంత్రి ఫరూక్ మోకాటి లోతు నీళ్లలో పర్యటించారు. ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, ఇతర ముఖ్య నాయకులతో కలిసి మంత్రి పర్యటించారు.అజిత్ సింగ్ నగర్, దాబ కొట్ల రోడ్డు, ముస్తఫా మస్జిద్ వీధి తదితర ప్రాంతాల్లో మోకాటి లోతు నీళ్లలో వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉండడంతో ట్రాక్టర్ పై ప్రయాణించి మంత్రి ఫరూక్ పరిశీలించారు. వరద ముంపు ప్రాంతాలలో మంచినీళ్ల బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు తదితర నిత్యావసరా లను మంత్రి పంపిణీ చేశారు. ముంపుకు గురి కావడంతో ముస్తఫా మస్జీదులో పంపింగ్ మోటర్ కాలిపోయిందని, మైక్ ఆడియో ఎక్విప్మెంట్ పూర్తిగా దెబ్బతినిందని, ప్రేయర్ మ్యాట్లు దెబ్బతిన్నాయని మస్జిద్ నిర్వాహకులు మంత్రి ఫరూక్ కు తెలుపుతూ ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై మంత్రి ఫరూక్ ముంపు ప్రాంతాలలో ఉన్న మస్జిద్ లలో డ్యామేజీలు, వివిధ వివిధ రకాల నష్టాలపై మస్జిదుల వారీగా నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని వక్ఫ్ బోర్డు సీఈఓ ను ఆదేశినీచారు.నివేదికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలను మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా తీసుకుంటామని మంత్రి ఫరూక్ వెల్లడించారు

### అవివేకంతోనే జగన్ అర్థంపర్థం లేని ఆరోపణలు

ఐదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అరాచక పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి విపత్తు సమయంలో కూడా అవివేకంతో అర్థం పర్థం లేని ఆరోపణలను చేస్తునీడటం తనలోని సైకోతత్వాన్ని ఇంకా ప్రదర్శిస్తున్నాడని రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సమయంలో తనను కలిసిన మీడియాతో మంత్రి ఫరూక్ మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నిద్రాహారాలు మాని మంత్రివర్గంతో పాటు అధికార యంత్రాంగం వరద బాధితులను ఆదుకునేందుకు తక్షణ చర్యల్లో భాగంగా యుద్ధ ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో పనులు నిర్వహిస్తుంటే వైసిపి నాయకులు బురదజల్లేందుకు ప్రయత్నిస్తుండడం చూసి రాష్ట్ర ప్రజలంతా సైకో వైసిపి, సైకో వైసీపీ నాయకుల తీరును చూసి రాష్ట్ర ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని విమర్శించారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముంపు ప్రాంతాల్లో పర్యటించడం లేదని విమర్శిస్తున్న వైసీపీ నాయకులకు పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. ఏ కారణంతో పర్యటించలేదు.. తాను పర్యటిస్తే వచ్చే ఇబ్బందులపై బాధ్యత కలిగిన నాయకుడిగా వరద సహాయక చర్యలు పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్న విషయాన్ని వైసిపి నాయకులు చూస్తుండకపోవడం, పదేపదే పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేస్తునీడడం అర్ధరహితమని ఫరూక్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ ప్రాంతం వరద బీభత్స తాకిడికి అతలాకుతలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క వరద బాధితులని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. వరద బీభత్స నష్టాన్ని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తో పాటు, కేంద్ర ప్రత్యేక బృందం పరిశీలించిందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ప్రభుత్వ శాఖల వారిగా పూర్తి వరద నష్టాన్ని అంచనా వేసి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలక శాఖ మంత్రి నారాయణ లతో మంత్రి ఫరూక్ సమావేశమయ్యారు. బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితి, క్షేత్రస్థాయిలో వరద సహాయక చర్యలు తదితర అంశాలపై ఫరూక్ చర్చించారు.

# చిత్తశుద్ధితో పనిచేయాలి

**- కలెక్టర్ సత్యప్రసాద్**



జగిత్యాల తహసీల్దార్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల సేవల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పదోన్నతులు పొందిన తహసీల్దార్లతో కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం జిల్లా నుంచి తహసీల్దార్లు గా పదోన్నతులు పొందిన వారు కలెక్టర్ ను ,అడిషనల్ కలెక్టర్ రాం బాబు,ఏవో.పుప్పాల హన్మంత్ రావులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి.వకీల్,టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,కార్యదర్శి నాగేందర్ రెడ్డి,ట్రెసా జిల్లా కోశాధికారి చెలుకల కృష్ణ,ట్రెసా మాజీ అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్,కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో భూమిలో నుంచి పొగలు



**హైదరాబాద్** భాగ్యనగరంలోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో కెబిఆర్ పార్కు వద్ద భూమిలో నుంచి పొగలు వచ్చాయి. భూమిలో నుంచి పొగలు ఎలా వస్తున్నాయని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ వింత ఘటన చూసేందుకు వాహనదారులు గుమిగూడడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పొగలు ఎక్కడ నుంచి వచ్చాయి అనే దానిపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అండర్ గ్రౌండ్‌లో విద్యుత్ శాఖ సిబ్బంది 11కెవి కేబుల్‌ను అమర్చినట్టు స్థానికులు చెబుతున్నారు. కేబుల్ డ్యామేజీ కావడంతో పొగలు వచ్చి ఉంటాయని తెలుస్తోంది. అండర్ గ్రౌండ్‌లో కరెంట్ వైర్లలో షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే.

# జగనన్న తీసుకొచ్చిన వాహనాలు విజయవాడ ప్రజలను గట్టెక్కిస్తున్నాయి: రోజా

**విజయవాడ** నేడు మంత్రులు ఇంటింటికీ నిత్యావసర సరకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశేషం ఏమిటంటే ఈ కార్యక్రమానికి నాడు ముఖ్యమంత్రి జగన్ తెచ్చిన వాహనాలే ఉపయోగపడుతున్నాయి. దీనిపై వైసిపి నేత రోజా స్పందించారు.జగనన్న తీసుకొచ్చిన రేషన్ వాహనాలు, జగనన్న తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ, జగనన్న నియమించిన సచివాలయ ఉద్యోగులు, జగనన్న నియమించిన వాలంటీర్ వ్యవస్థ, జగనన్న కట్టించిన రిటైనింగ్ వాల్, జగనన్న హయాంలో కొనుగోలు చేసిన 108, 104 వాహనాలు, జగనన్న తీసుకొచ్చిన క్లీన్ ఆంధ్రా వాహనాలు, జగనన్న తీసుకొచ్చిన వైఎస్ఆర్ హెల్త్ సెంటర్లు, ఈరోజు విజయవాడ ప్రజలను వరద కష్టాల నుంచి గట్టెక్కిస్తున్నాయి అంటూ రోజా ట్వీట్ చేశారు. అంతేకాక విజయవాడ రోడ్లపై బారులు తీరిన రేషన్ వాహనాల వీడియోలను కూడా రోజా పంచుకున్నారు.

# ఆన్‌లైన్ లోన్ యాప్ వేధింపులు

**-చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య**

**హైదరాబాద్** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో పిజి విద్యార్థి ఆన్‌లైన్ లోన్ యాప్ వేధింపులు తట్టుకోలేక చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం? సంజయ్ గాంధీ నగర్ లో ఎంకే విద్యార్థి భాను ప్రకాష్ (22) ఆరోరా కళాశాలలో మాస్టర్స్ చదువుతున్నాడు. ఇటీవల లోన్ అప్స్ వేధింపుల తాళలేక మదన పడుతున్న భాను గురువారం సాయంత్రం ఫాక్స్ సాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మొబైల్ లొకేషన్ ద్వారా ఆచూకీ కనుగొన్న స్నేహితులు చెరువు వద్దకు వెళ్లి చూడగా అతని దుస్తులు, వాహనం కనిపించాయి. ఈ మేరకు పోలీసులకు పిర్యాదు చేయడంతో శుక్రవారం ఉదయం గాలింపు చేపట్టగా చెరువులో భాను మృతదేహం లభ్యమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

**పత్తికొండ** పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు విరాళల సేకరణపత్తికొండ: విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పత్తికొండలో టిడిపి విరాళాల సేకరణ ప్రారంభించింది. జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో పత్తికొండ సుస్వాగతం బోర్డు నుండి పాతపేట వరకు విరాళాలను సేకరించారు. సేకరించిన విరాళాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తామని సాంబశివరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన వెంకట రాముడు మనోహర్ చౌదరి రామానాయుడు శివ రాముడు శ్రీధర్ రెడ్డి లోక్ నాథ్ వెంకటపతి దస్తగిరి రెడ్డి కాకర్ల లక్ష్మీనారాయణ కడవల సుధాకర్ జూటూరు ఈశ్వరప్ప తిప్పన్న గోపాలయ్య శ్రీనివాసులు తదితరులు ఉన్నారు





# గంగయ్య "బస్తి పర్యటన"లో ఎమ్మెల్యే శ్రీ గణేష్

- గంగయ్య బస్తి మాజీ ఎమ్మెల్యే సాయన్న హయాంలో నిర్మాణం
- ఏడు బ్లకులు,150 మంది లబ్ధిదారులు, రెండు ఎకరాల 39 గుంటల విస్తీర్ణం
- మూడు దశాబ్దాల నిర్మాణం పూర్తిగా శిధిలావస్థకు చేరింది
- కాంట్రాక్టర్ కక్కృతికి "సలాకలు సలాం" కొడుతున్నాయి
- సిగ్గుగాతో భవనాల పెచ్చులు ఊడుతూ, గాల్లో వేలాడుతున్నాయి, ఎప్పుడూ ఎవరికీ మూడుతుందో తెలియదు
- కాలనీకి, బస్తీకి 8-10 అడుగుల నాల ప్రవహించేది
- లబ్దిదారుని కన్నెర్ర కి మాయమైన నాల, ప్రస్తుతం ఒకటిన్నర అడుగు మాత్రమే ఉంది
- కంగుతిన్న ఎమ్మెల్యే, కరుణించుమన్న బస్తి వాసులు
- బోర్డు సదుపాయాలు శూన్యం, మౌళిక సమస్యలు తీర్చాలని శరణం





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న పేద ప్రజలకు శాపంగా మారిన బస్తిలు.మౌళిక సదుపాయాల విషయంలో మాటిచ్చి తప్పడం షెర మాములే అధికారులకు. వానొచ్చినా,వరదొచ్చిన నరకం చూసెది బస్తిలో నివసించే ప్రజలే.ప్రభుత్వనికి, సంపన్నులకు పేదవాడండే ఎందుకంత కక్కస్సు.దేశానికి స్వాతంత్ర్య వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న పేదవాడి బతుకు చిత్రాలు మారడం లేదు.ప్రభుత్వ పరిపాలన విధానంలో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటే కానీ సగటు మనిషి జీవితం,ఆనంద నిలయంగా మారుతుంది.దేశంలో పదికి పైచిలుకు మెట్రో పాలిటిన్ సిటీలు ఉన్నప్పటికీ ఆ జాబితాలో రెండోది హైదరాబాద్ మహానగరం.ఈ మహా నగరాల్లో సంపన్న వర్గాలైనా ఆవాస ప్రాంతల పక్కన బక్కచిక్కిన పేదవాడి గుడిసెలు, ప్రభుత్వం నిర్మించిన పిచుక గూళ్ళు దర్శనం మిస్తుంటాయి.ఈ నేపధ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మూడు దశాబ్దాల క్రితం(గంగయ్య బస్తి వీకర్స్ సెక్షన్ 1996)రెండు ఎకరాల 39గుంటల విస్తీర్ణంలో నిర్మించిన ఏడు బ్లకులు,150 మంది లబ్ధిదారులకు దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న నేతృత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా "ఫాం డీ" పట్టలు అందజేశారు. ఇప్పటిదాక బాగ ఉంది. నిర్మాణం పూర్తి చేసుకొని మూడు దశాబ్దాల్లో మూడొందల సమస్యలు తలెత్తాయి అంటే కాంట్రాక్టర్ కక్కృతి ఏ లెవల్లో ఉందో గంగయ్య బస్తిని చూస్తే అర్థం అవుతుంది.బస్తివాసులకు పట్టాలు ఇప్పిస్తే చాలా వారి బతుకులు మారుతాయని పలువురు ప్రశంసించారు.బస్తి పొలిమేరల్లోకి వచ్చి వెళ్లిపోయేది సాయన్న.ఇక బోర్డు అధికారుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అంటున్నారు. బోర్డు ఎన్నికలప్పుడు, సార్వత్రిక ఎన్నికలప్పుడు హంగామా సృష్టిస్తారే తప్పా, చేసేది ఏమీ ఉండ దంటున్నారు.ఇప్పటికైనా గంగయ్య బస్తి "గొడు వినండి"

### గాడిలో పాలన పెట్టండి అంటున్నారు బస్తి వాసులు.

ఎమ్మెల్యే శ్రీ గణేష్ బస్తి పర్యటన:గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగి తేలుతున్న విషయం అందరికి తెలిసిందే. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు దిగువన ఉన్న నాల పరివాహక ప్రాంతాల్లో వెలిసిన నిర్మాణాల్లోకి వరదనీరు భారీగా చేరుతున్న విషయం గంగయ్య బస్తి వాసులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకువెళ్లారు.ఎమ్మెల్యే యుద్ధప్రాతిపదికన గంగయ్య బస్తిని శుక్రవారం మధ్యాహ్నం బస్తి పర్యటన పేరుతో రెండు గంటల పాటు బస్తి చూట్టు తిరిగి స్థానికులను వివరాలు అడిగితెలుసుకున్నారు.అసలు సమస్య ఎక్కడ పుట్టిందో బస్తి పెద్దలతో చర్చించారు.ముఖ్యంగా(గంగయ్య బస్తి వీకర్ సెక్షన్ 1996)గంగయ్య బస్తి పురుడు పోసుకుని సుమారు ముప్పై మూడు ఏళ్ళు గడిచాయి.అప్పటి గుత్తేదారు కకృతి లేక్కలకి ప్రకృతి కూడా సిగ్గు పడుతూ సగం ఊడిన పెచ్చులతో బస్తిలోకి వచ్చే ప్రముఖులకు స్వాగతం పలుకుతుంది.ఏ క్షణంలో ఊడితాయో పెచ్చులు, వయస్సు మీద పడిన వృద్దులపైన గాని పసి పిల్లలు పైన గాని పడుతాయేమో అంటూ బిక్కు బిక్కు మని బతుకుతున్నారు. బస్తి వాసుల విన్నపం ఏమిటంటే కాలం చేల్లిన భవనం తొలగించి, నూతనంగా ఆధునిక పరిజ్ఞానంతో సువిశాలమైన స్థలంలో బ్లకులను నిర్మాణం చేసి లబ్దిదారులకు అందజేయాలని స్థానికులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని కోరారు. గత కొంత కాలంగా బోర్డు పరిధిలో ఉన్న గంగయ్య బస్తికి మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు చిన్న చూపు చూస్తున్నారని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముందు బోరుమన్న బస్తి వాసులు.సానుకూలంగా స్పందించినఎమ్మెల్యే దశల వారీగా సమస్యలు తీర్చుతామని, అలాగే బోయిన్ పల్లి మార్కెట్ యార్డు నుంచి వచ్చే మురిగిన కూరగాయల ద్వారా దురువాసన, దోమలు,ఈగల వల్ల సిజనల్ వ్యాధులు రాకుండా బోయిన్ పల్లి ఏఎంసీ సెక్రటరీతో మాట్లాడుతానని, ముఖ్యంగా బస్తి వాసుల కోరిక కాలం చేల్లిన భవనం స్థానంలో నూతన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు కాబట్టి పెద్దల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.తరువాత సర్దార్ వల్లభాయ్ పటేల్ కాలనీలో అసోసియేషన్ పెద్దలతో భేటీ అయ్యారు కాలనీలో నెలకొన్న మౌళిక సదుపాయాలు, పలు అభివృద్ధి పై చర్చించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, గంగయ్య బస్తి వాసులు జూలియస్ సంతు, సాయి కుమార్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటి వద్ద ఉద్రిక్తత వాతావరణం

**నిర్మల్**బాసర ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారాన్ని ఏబీవీపీ కార్యకర్తలు ముట్టడించారు. సెక్యూరిటీ అధికారుల అత్యుత్సాహంతో ఎబివిపి నాయకులకులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ట్రిపుల్ ఐటి సెక్యూరిటీ ఏబీవీపీ నాయకుల మధ్య తోపులాట జరిగింది.

గత రెండు రోజులుగా విద్యార్థులు నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. రెగ్యులర్ విసి ని నియమించి విద్యార్థుల 17 డిమాండ్లను పరిష్కరించాలని ట్రిపుల్ ఐటి విద్యార్థులకు మద్దతుగా ఏబీవీపీ నాయకులు ఆందోళనకు దిగారు.

## ప్రజావాణికి 570 దరఖాస్తులు

**హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 570 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 268, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 77, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 57, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ది శాఖ కు సంబంధించి 47, విద్యుత్ శాఖ కు సంబంధించి 28, ఇతర శాఖలకు సంబంధించి 93 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం



**సిద్దిపేట** మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం రామచంద్రపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమంలొ భాగంగా ముందుగా కలెక్టర్ చాంబర్ లో మట్టి గణపతి ప్రతీమను కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ గౌతమి జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా ప్రజలందరికీ తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్టిస్తే తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కావని పర్యావరణాన్ని కాపాడాలని పకృతి సిద్దమైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలి. జిల్లాలో సుమారుగా 2500 మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అభినందించారు. పర్యావరణాన్ని కాపాడడంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. అనంతరం సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలెక్టరేట్ సిబ్బంది మట్టి గణపతి విగ్రహలను పంపిణీ చేశారు. పర్యావరణ ప్రేమికులు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరు భాగస్వామ్యం కావాలన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- జగిత్యాల సిడిపిఓ మమత**



**జగిత్యాల :** సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు, బాలింతలు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. పోషణ మాసం సందర్భంగా శుక్రవారం పలు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార ప్రదర్శన, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్, గణేష్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు,తల్లులు, పిల్లలు తీసుకోవాల్సిన ఆహారాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, బాలామృతము ప్లస్, కోడిగుడ్ల ప్రాముఖ్యతను వివరించారు.రోజువారి ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు,పాలు, పండ్లు, బాలమృతం, బాలామృతం ప్లస్సు, ఉడికించిన గుడ్డు తప్పనిసరిగా అందరూ తీసుకోవాలని కోరారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.కాచి చల్లార్చిన నీరు త్రాగాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో స్కీమ్స్, ఆడపిల్లలు, మహిళల రక్షణ,సఖి 181 గూర్చి, మహిళ సాధికారిక సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్టు గౌతమి, స్వప్న,హేమశ్రీ అంగన్వాడీ టీచర్స్ కే. అరుణ, పి.అరుణ ఆశా వర్కర్, గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు

## మొదలైన వినాయక ఉత్సవాల సందడి

- నేడు వినాయక చవితి
- ఉత్సవాలకు పూర్తయిన ఏర్పాట్లు
- పత్తికొండ మండల వ్యాప్తంగా ముస్తాబైన మండపాలు

**పత్తికొండ** వినాయకచవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు మొదలైన వినాయక ఉత్సవాల సందడి .పత్తికొండ పట్టణంతో పాటు, మండల కేంద్రాలు, గ్రామాల ప్రజలు ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో మార్కెట్లు కళకళ లాడాయి. వినాయకుడిని పూజించేందుకు అవసర మైన సరుకులు, పూలు, పండ్లు, పత్రిలు, చెరుకు గడలు, మొక్కజొన్న కంకులు కొనేవారితో మార్కెట్ సందడిగా మారింది. ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలు విక్రయించే కేంద్రాలు జనంతో కిటకిటలాడాయి. ఉత్సవ నిర్వాహకులు భారీ గణపతి విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్లు, లారీల్లో మండపాలకు తరలించడం కనిపించింది. ఈ సారి ప్రజలు మట్టి వినాయక విగ్రహాల కొనుగోలుపై ఆసక్తి చూపిస్తున్నట్లు విక్రేతలు తెలిపారు

### పూలు,పండ్లు, పత్రి కొనుగోలుదారులతో కిటకిటలాడిన మార్కెట్లు

పత్తికొండ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల విక్రయ కేంద్రాలు శుక్రవారం రద్దీగా మారాయి. పట్టణంలో పలు చోట్ల మండపాలను సిద్ధం చేసి, విద్యుత్ దీపాలను అలంకరించారు. పూజ సామగ్రి, మండపాల అలంకర ణ సామగ్రి కొనుగోలు చేయడంలో ఉత్సవ నిర్వాహ కులు బిజీగా కనిపించారు. ఈసారి పత్తికొండ మండల వ్యాప్తంగా పెద్ద విగ్రహాలు 200 మండపాలు ఉంటాయని అంచనా

**వినాయక చవితి పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి**
**పత్తికొండ డివిజన్ డీఎస్పీ వెంకటరామయ్య**

పత్తికొండ డివిజన్ లో పట్టణం ,గ్రామాల్లో వినాయక చవితి పండుగలను ఐకమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని పత్తికొండ డివిజన్ డీఎస్పీ వెంకటరామయ్య సూచించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బెజవాడ వరద బాధితులకు అండగా మేము సైతం అంటూ కదలిన నాయకులు

- ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మనందరి భాద్యత.
- జొన్నగిరిలో వరద బాధితుల విరాళాలు సేకరణ



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్నభారీ వర్షాలకు విజయవాడ నగరంలోని ప్రజల ఇల్లు,పంట పొలాలు నీటి మునిగి సర్వం కోల్పోయిన వరద బాధితులకు చేదోడుగా జొన్నగిరి టిడిపి యువ నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, జొన్నగిరి సర్పంచ్ ఓబులేష్,టిడిపి తాలూకా రైతు సంఘం ఉపాధ్యక్షులు బాలన్న,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మిద్దే రవి యాదవ్ మరియు వారి మిత్ర బృందం శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరిలో విజయవాడలో వరదల్లో చిక్కుకొని ఆకలితో అలమటిస్తున్న బాధితులకు సహాయం చేయడం కోసం టిడిపి నాయకులు విరాళాలు ఇస్తూ గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడుకోవడం కోసం తానే బాదితుల వద్దకు వెళ్లి పరామర్శించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం చాలా గొప్ప విషయమని,ఆయన 75 ఏళ్ల వయసులో నడుము లోతు నీళ్లలో వెళుతూ బాధితులకు కిట్లు అందిస్తూ అండగా నిలబడ్డారన్నారు.ఆయనకు అండగా మనం కూడా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం ఎంతో సంతోషమని,ఈ విరాళాలు అన్నిటిని పత్తికొండ ఎమ్మెల్యే కె శ్యాం కుమార్ కి అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంఘాల కృష్ణ, సోము,బలరాముడు,హోటల్ మల్లీ, జయ రాముడు,అంజి,జయచంద్ర, గ్రామ పెద్దలు,టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాముతో ఆడుతూ...



కామారెడ్డి బాన్సువాడ మండలం దేశాయిపేట్ గ్రామంలో పాములు పట్టే మోచి శివరాజు (18) పాముకాటుతొ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. తండ్రి మోచి గంగారం పాములు పట్టేవాడు.. ఆ విద్య తన కొడుకుకి నేర్పించారు. తండ్రి పామును పట్టి కొడుకుకు ఇచ్చారు. కొడుకు ఏకంగా నోట్లో పెట్టుకొని ఫోటోకు విడియోలకు ఫోజులిస్తూ దిగారు. విడియో ను సోషల్ మీడియాలో వైరల్ చేయాలని యువకుడి అతి ఉత్సాహం పాముతొ చెలగాటం ఆడారు. ఏకంగా ఒక ప్రాణాన్ని బలి కొన్నది ఆ పాము . శివ రాజులు మృతి తొ దేశాయిపేట్ గ్రామం పోచారం కాలనీకి విషాదం నెలకొంది

## అశ్లీలతకు తావు లేకుండా చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం :** అశ్లీలతకు తావు లేకుండా వినాయక చవితి ఉత్సవాలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం తాడేపల్లిగూడెం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తొలుత నియోజవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులకు, ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఏడాది వినాయక చవితి ఉత్సవాలకు నిబంధనలు ఉండేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, వినాయక చవితి ఉత్సవాలను రంగ రంగ వైభవంగా నిర్వహించాలన్నారు. భక్తి పూర్వకమైన కార్యక్రమాలను నిర్వహించాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. పోలీస్ సిబ్బంది వినాయక చవితి ఉత్సవాలకు ఎటువంటి ఆటంకం కలిగించరన్నారు. వినాయకుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**నంద్యాల జిల్లా:** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని శుక్ర వారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామ డిజిటల్ యజమాని,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రమోహన్ సౌజన్యంతో మట్టి వినాయక విగ్రహల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్,కార్యదర్శి శిరిగిరి రమేష్ ల నిర్వహణలో శ్రీరామ డిజిటల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని ఐ ఏమ్ ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి వాటి స్థానంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని,మట్టి వినాయక విగ్రహాల పంపిణీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సందీప్, రమేష్, లక్ష్మయ్య,లయన్స్ క్లబ్ యువ విభాగం సభ్యులు మనస్వి తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు కాదు..నిజాలు

- మేము మాట్లాడిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం..
- మీరు మాపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నారా.?



**కౌతాళం** అసత్య ఆరోపణలు కాదు నిజాలు మేము మాట్లాడిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాము. మీరు మాపై చేసిన ఆరోపణలకి కట్టుబడి ఉన్నారా అని మంత్రాలయం నియోజకవర్గ జనసేన నాయకులు అనుమేష్, రామాంజినేయులు, గణేష్, యేసేబు, రాంబాబు, మమ్మద్, రాజు, సత్య, రమేష్, మారుతీ, లక్ష్మన్న, సాయిబాన్న,మారెప్ప, తదితరులు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రమైన కౌతాళం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యా లక్ష్మన్న మళ్ళీ అడుగుతా ఉన్నాం. కార్యకర్తలను నాయకులను గ్రూపులుగా విడదీస్తూ పార్టీ ఆదేశాలు లేకుండా మండల అధ్యక్షులను, కన్వీనర్ లను నిర్మించింది మీరు కాదా 2019 కి ముందు మీరు ఎవరు 2019 ఎలక్షన్ క్యాంపియన్ విషయంలో కార్యకర్తలకు కనీసం భోజనాలు అయినా ఏర్పాటు చేసారా. జనసేన కార్యకర్తలు నాయకులు వైసిపి వాళ్ళకి అమ్ముడుపోయారని మీరు చెప్పలేదా. 2019 లో మీరు ఎవరికి కొమ్ము కాసారో పార్టీని ఎవరికి తాకట్టు పెట్టారో మీరు ఎవరెవరితో డబ్బులు తీసుకున్నారో ఆధారలతో సహా మా దగ్గర ఉన్నాయి దానికి కట్టుబడి ఉన్నాము. 2024 ఎలక్షన్ లో కూడా మీరు ఎవరికి మద్దతుగా ఉన్నారో తెలుసు. పార్టీ ఆదేశించిన 35 సభ్యత్వాలు చేశారా. నాలుగవ విడత క్రియశీలక సభ్యత్వలలో మేము 1303 సభ్యత్వలు చేసాము. మీరు ఎన్ని చేసారో చెప్పండి. ఒక జనసేన కార్యకర్త ఇల్లు ఓపెనింగ్ కోసం పిలిస్తే మీకు మంచి గౌరవాన్ని ఇస్తే మీరు వెయ్యి రూపాయలు డీజిల్ కి తీసుకెళ్ళారా లేదా. జనసేన లోకి వచ్చి నేను నాశనం అయ్యాను అన్నారా లేదా. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలలో జనసేన కార్యకర్తలు ఎంత మంది ఉన్నారో చెప్పండి. మీరు చేసిన ఆరోపణల మీద మేము లీగల్ గా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాము అలాగే పార్టీ అధిష్టానానికి మేము ఆల్రెడీ తెలియజేశాము.మీకు దమ్ముంటే మీరు తెలియజేయండి. ఈ కార్యక్రమం లో నాలుగు మండలాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలను

## ప్రశాంతంగా సాంప్రదాయబద్ధంగా నడుపుకోండి



**బేతంచర్ల** : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా హిందూ ముస్లిం సోదరులు కుల మతాలకతీతంగా గత సాంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలు జరుపుకోవాలని డోన్ డిఎస్పి శ్రీనివాసులు కోరారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ.డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా హిందు ముస్లింలు సోదరులతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీస్ శాఖతో పాటు రెవెన్యూశాఖ తహశీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపిడిఓ వెంగన్న, ప్రభుత్వ వైద్యులు డా. సాగారిక, విద్యుత్ ఏడి మధు సుధన్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ వినాయకుని మండపాల వద్ద భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఏర్పాట్లు చేసుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ వినాయకుని మండపాల వద్ద విద్యుత్ షాట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షాలు కురుస్తున్నాయి కావున మండపాల వద్ద విద్యుత్ వైర్లు ఎక్కడ వేలాడకుండా,వైర్లు జాయింట్ లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవలని సూచించారు. మండపాల వద్ద రోగాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూశాఖ శాఖ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పట్టణంలోని జెండా మసీదు వద్ద ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా వారి నమాజ్ సమయాలలో ప్రశాంతంగా ఉండాలని,మసీదులు వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని డిఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు.పట్టణంలో సుమారు 60 విగ్రహాలు పైగా వుంటాయని కావున ఆయా కమిటీ నిర్వాహకులు అనుకున్న సమయానికి కంటే ముందుగానే విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని,వినాయకుని ఘాట్ వద్ద లైటింగ్ సౌకర్యం ఏర్పాటుచేసుకోవలని అన్నారు.ముస్లిం సోదరులు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు అధికారుల సలహాలు సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గౌరీ హుస్సేన్ రెడ్డి,విజయ నాగరాజు,గుండా గోపాల్,హరికృష్ణ,నూర్ అహ్మద్,మూర్తుజా వలి,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి..

## విగ్రహం ఏ సమయంలో పెట్టాలంటే?

ఈ ఏడాది చవితి తిథి సెప్టెంబర్ 6, 7 తేదీల్లో ఉంటుందని పండితులు తెలిపారు. అయితే ధృక్



సిద్ధాంతం ప్రకారం 7నే (శనివారం) వినాయక చవితి జరుపుకోవాలని సూచిస్తున్నారు. ఉ.11.03 గంటల నుంచి మ.1.30 గంటల మధ్యలో గణేశుడి విగ్రహ ప్రతిష్ఠాపనకు శుభ ముహూర్తం ఉందని పేర్కొన్నారు. సాయంత్రం 6.22 గంటల నుంచి రా.7.30 మధ్యలో వరసిద్ధి వినాయక వ్రత సంకల్పం చేసుకోవచ్చని చెబుతున్నారు.

# పండుగ వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

- అదనపు కలెక్టర్ పి. రాంబాబు





**జగిత్యాల** : పండుగ వాతావరణంలో శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు. శుక్రవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విశ్వ హిందు పరిషత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. రాంబాబు మాట్లాడుతూ గణపతి మండపాల వద్ద ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని,విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేసినప్పుడు పాత వైర్లను ఉపయోగిస్తే షాట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉన్నందున కొత్త వైర్లను ఉపయోగించాలని, లూజ్ కనెక్షన్ ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వైర్లను ఎక్కడి నుండి కనెక్ట్ చేసుకున్నారు అనేది చాలా ముఖ్యమని సూచించారు. దీనిపై మండపాల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి డి.జె సౌండ్లకు అనుమతి లేదని వివరించారు. అలాగే ఆసుపత్రుల వద్ద కానీ, పాఠశాలల దగ్గర కానీ గణేష్ మండపాలు ఏర్పాటు చేసి వారికి ఇబ్బంది కలిగించ కూడదని తెలిపారు. ఈ నెల 16, 17 రెండు రోజులు నిమజ్జనం ఉన్నందున శాంతియుతంగా జరుగుటకు సహకరించాలని కోరారు. అలాగే ఎటువంటి అవాంతరాలకు తావులేకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చ గొట్టే విధంగా వాట్సాప్ ఫేక్ సందేశాలు పంపిస్తుంటారని వాటిని 1930 కి ఫోన్ చేసి తెలిపినచో అటువంటివి తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. 24 గంటలు పోలీసులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనంలో జెండాలను ఉపయోగించడానికి కర్రలకి బదులుగా ప్లాస్టిక్ పైపులు వాడాలని సూచించారు. ఫ్లెక్సీలు రోడ్డుకి అడ్డంగా ఉండకూడదని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా కంటెంట్ ఉండరాదని, రూల్స్ పాటించాలని రూల్స్ అతిక్రమించి నట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆనంతరం డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ మెట్ పల్లిలో 16 వ తేదీన నిమజ్జనం ఉంటుందని, చావడి దగ్గర అన్ని విగ్రహాలు వచ్చిన తర్వాత అక్కడి నుండి వట్టి వాగుకు వెళ్తాయని, రోడ్లపై చెట్ల కొమ్మలను క్లియర్ చేయడం జరిగిందని, రోడ్లపై గుంతలను పూడ్చుటకు ఇప్పటికే అధికారులతో మాట్లాడమని తెలిపారు. అలాగే కేవలం రోడ్ల మీద విద్యుత్ వైర్లు మాత్రమే కాకుండా డిష్, వైఫై నెట్ వర్క్ కు సంబంధించిన వైర్లు కూడా ఉన్నాయని మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని అన్నింటిని క్లియర్ చేయించి ట్రాఫిక్ జామ్ అవ్వకుండా చూడాలని కోరారు.ఈ సంధర్భంగా కోరుట్ల డిఎస్పీ ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ కోరుట్లలో 17 వ తేదీన నిమజ్జనం ఉంటుందని, అక్కడ కాలేజి గ్రౌండ్ లో మొదలుకొని మెయిన్ రోడ్డు మీదుగా కోరుట్ల వాగులో నిమజ్జనం జరుగుతుందని,3 క్రేన్ల సహాయంతో ఎటువంటి ఆటంకం లేకుండా నిమజ్జనం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లో మట్టి గణపతి విగ్రహాలను విశ్వ హిందు పరిషత్ సభ్యులకు, అధికారులకు, సిబ్బందికి అదనపు కలెక్టర్ పి.. రాంబాబు అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ హనుమంత రావు, డిఎస్పీలు రఘు చందర్, ఉమా మహేశ్వర రావు, విశ్వ హిందు పరిషత్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**బేతంచర్ల**మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎంపిడివో వెంగన్న కోరారు.స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జరిగిన సమావేశానికి తహశీల్దార్ ప్రకాష్ బాబు,సిఐ డి .వెంకటేశ్వరరావు ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వి ఆర్ ఓ లు ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయం తో వినాయక ఉత్సవాలను నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా కమిటీ నిర్వాహకులు బాధ్యతలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శిలు వినాయకుని మండపాల వద్ద శానిటేషన్ పట్ల జాగ్రత్తగా ఉండాలని రోగాలు ప్రబలకుండా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ షాట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ షాక్ సిబ్బంది అందుబాటులో ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎ ఈ.శ్రీనివాసులు,ఆర్ ఎస్ రంగాపురం వైద్యులు డా. అబ్దుల్ అలిమ్,పంచాయతీ రాజ్ ఏ ఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటకలో కోవిడ్ వేళ భారీ అక్రమాలు

**బెంగుళూరు** కర్నాటకలో కోవిడ్ వేళ భారీ అక్రమాలు జరిగినట్లు తేలింది. వందల కోట్లలో నిధుల్ని దుర్వినియోగం చేసినట్లు ఆనాటి ప్రభుత్వంపై ఆరోపణలు వచ్చాయి. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జాన్ మైఖేల్ కున్హా నేతృత్వంలోని కమిటీషన్ ఈ రిపోర్టును రూపొందించింది. ఆగస్టు 31వ తేదీన సుమారు 1722 పేజీలతో కూడిన నివేదికను సీఎం సిద్ధరామయ్యకు అందజేశారు. ఈ నేపథ్యంలో ఆ రిపోర్టును విశ్లేషించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించేందుకు కమిషన్‌కు ఆరు నెలల అదనపు గడువు ఇచ్చారు.చీఫ్ సెక్రటరీ శాలినీ రాజ్నీష్, అడిషనల్ సెక్రటరీ ఎల్కే అతీక్ నేతృత్వంలోని అధికారుల బృందం జస్టిస్ కున్హా ఇచ్చిన నివేదికను స్టడీ చేయనున్నట్లు మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. మరో నెల రోజుల్లోగా నివేదిక ఇచ్చేందుకు ఆ కమిటీకి సమయాన్ని కేటాయించారు. వందల కోట్లల్లో నిధులను దుర్వినియోగం చేశారని, అనేక ముఖ్యమైన ఫైళ్లు కనిపించడం లేదని, ఎన్ని ఆదేశాలు ఇచ్చినా.. ఆ రిపోర్టులను కున్హా కమిషన్ ముందు ప్రవేశపెట్టలేదని, సీనియర్ల ఆఫీసర్లతో కూడిన కమిటీ అక్రమాలపై అధ్యయనం చేయనున్నట్లు సీఎం సిద్దరామయ్య తెలిపారు.సుమారు 1120 కోట్ల మేర నిధులను దుర్వినియోగం చేసినట్లు జస్టిస్ కున్హా తన నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది. కోవిడ్ సమయంలో మందులు, ఎక్విప్మెంట్ కొనుగోళ్లలో భారీ అక్రమాలు జరిగినట్లు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. జస్టిస్ కున్హా కమిషన్‌ను ఆగస్టు 2023లో ఏర్పాటు చేశారు. కోవిడ్ అక్రమాలు జరిగిన సమయంలో.. కర్నాటకలో బీజేపీ అధికారంలో ఉన్నట్లు తాజా ప్రభుత్వం ఆరోపించింది

# సీఎం సహాయ నిధికి వెల్లువెత్తుతున్న విరాళాలు



**తాడేపల్లిగూడెం** : సీఎం సహాయ నిధికి తాడేపల్లిగూడెం నుండి విరాళాలు వెల్లు వెత్తుతున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపుమేరకు వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందిస్తున్నారు. సీఎం సహాయ నిధికి ముదునూరు పాడుకు చెందిన మేడపాటి శ్రీనివాసరెడ్డి, తండ్రి చక్రధర రెడ్డి రెండు లక్షల రూపాయలు, ఆరుగొలను జెసిబి యూనియన్ లక్ష రూపాయలు, మొక్క రాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు, పడాల బాపిరెడ్డి లక్ష రూపాయలు, టిబిఆర్ రవి యాబై వేల రూపాయలు, జి .వి.వి యాభై వేల రూపాయలు, వర్త నపల్లి కాశి ఇరవై ఐదు రూపాయలు, తిరుపతి కంటేశ్వరరావు ఐదు రూపాయలు, కూరపాటి గంగరాజు ఇరవై ఐదువేల రూపాయలు, మారం గిరీష్ గుప్తా ఇరవై ఐదువేల రూపాయలు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు అందజేశారు.

ఈ సందర్భంగా విరాళాలను అందజేసిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తాడేపల్లిగూడెం లోని దాతలు ఇంకా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే నిధులతో పాటు ఆహార పదార్థాలను సమకూర్చేలా ఏర్పాటులు చేస్తామని తెలిపారు.

# రైతులు ఆందోళన చెందవద్దు ..

## ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- రైతులకు అండగా ఉంటాం
- కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**అమరావతి** కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రెండో రోజు శుక్రవారం కృష్ణా జిల్లా కేసరపల్లిలో పర్యటించారు. బుడమేరు గండ్ల వల్ల పంట నష్టపోయిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని సూచించారు. రైతులకు అండగా ఉంటాం. ప్రధాని మోదీ ఆదేశాలతో వరద విపత్తును పరిశీలించి నష్టాన్ని అంచనా వేసేందుకు, రైతులతో మాట్లాడటానికే ఇక్కడికి వచ్చాను. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా, రైతు పక్షపాతిగా అన్నదాతల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. 8,9 రోజులుగా రైతుల పంట పొలాల్లో నీళ్లు నిలిచి ఉన్నాయి. వరి సహా పలు రకాల పంటలు పూర్తిగా నీట మునిగి రైతులు నష్టపోయారని తెలిపారు.సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ ఈ విపత్తును సీరియస్‌గా తీసుకున్నారని, ఇద్దరూ కూడా రైతులకు అండగా నిలబడతారని, కేంద్ర మంత్రి వెంట మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ పురందేశ్వరి, అధికారులు ఉన్నారు. అనంతరం వారు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

# శ్రీశైలం మల్లిఖార్జునస్వామి ఆలయానికి 108 బంగారు పూల విరాళం

**నంద్యాల** జిల్లాలోని ప్రసిద్ధ శ్రీశైలం మల్లిఖార్జునస్వామి ఆలయానికి ఓ భక్తుడు 108 బంగారు పూలను విరాళంగా అందజేశారు. కర్నూలు జిల్లాకు చెందిన బిసి శివకుమార్ అనే భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయప్రాంగణంలో 19 గ్రాముల 108 బంగారు పూలను సీనియర్ వేదపండితులు, గంటి రాధకృష్ణ, పర్యవేక్షకులు కె. అయ్యన్న , ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జునకు అందజేశారు. దాతకు వేదాశీర్వచనముతో స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.

# టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలంపై

## బలాత్కారం, బెదిరింపు కేసు నమోదు

**అమరావతి** సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే తిరుపతిలోని బీమాస్ హోటల్ లో తనపై లైంగిక దాడి చేశాడని ఆరోపించింది. తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ బాధితురాలు కొన్ని వీడియోలను విడుదల చేసింది.దీంతో స్పందించిన టీడీపీ అధిష్టానం వెంటనే అతన్ని పార్టీ నుంచి సస్పెన్షన్ చేసింది. కాగా ఘటనపై తిరుపతి పోలీసులు కేసు నమోదు చేశారు. భీమాస్ ప్యారడైజ్ హోటల్‌లో ఘటన జరిగిందని పోలీసులు వెల్లడించారు. ఎమ్మెల్యేపై బలాత్కారం, బెదిరించి అత్యాచారం చేశారని కేసు నమోదు చేశామన్నారు.

# గ్రామాలలో కొలువైన గణనాథులు.



**రుద్రవరం** మండల పరిధిలోని పలు గ్రామాలలో గణనాథులను కొలువు తీర్చారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో పెద్దలు యువకులు చందాలు వేసుకుని వినాయకుని విగ్రహాలను పట్టణాలలో కొనుగోలు చేసి ట్రాక్టర్ల ద్వారా శుక్రవారం గ్రామాలకు తరలించారు. రుద్రవరం కొండమయా పల్లెవరం నరసాపురం ఆలమూరు చిన్నకంబలూరు మందలూరు ఎల్లావత్తుల గ్రామాలతో పాటు పలు గ్రామాలలో గణనాథులను కొలువు తీర్చారు. కొందరు యువకులు వినాయకుని విగ్రహాలను మంగళ వాయిద్యాలతో డ్రమ్ముల వాయింపులతో ఊరేగింపుగా తీసుకువెళ్లి మండపాలలో కొలువు తీర్చారు. గణనాధులను కొలువు తీర్చే మండపాలకు రకరకాల విద్యుత్ దీప అలంకరణ చేశారు. రాత్రి గణనాధులకు బోలో శంకర్ మహరాజ్ కి జై అంటూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు దీంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.




# చిత్రసీమకు మరో వారసుడు

## - ఎంట్రీ ఇచ్చిన బాలయ్య తనయుడు మోక్షజ్ఞ

నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన సమయం వచ్చేసింది. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం చేశారు. యంగ్ ప్రశాంత్ వర్మ బాలయ్య కుమారుడిని వెండితెరకు పరిచయం చేయనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'సింబా ఈజ్ కమింగ్' అంటూ మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా సినిమాలో ఆయన లుక్‌ను విడుదల చేశారు. దీంతో అభిమానులు విషెస్ చెబుతున్నారు. తొలి సినిమాకు ఆల్ ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.రెండు రోజులుగా ప్రశాంత్ వర్మ వరుస పోస్టలతో మోక్షజ్ఞ ఎంట్రీ గురించి హింట్ ఇస్తూ వచ్చారు. 'నా యూనివర్స్ నుంచి త్వరలోనే ఓ కొత్త తేజస్సు రానుంది', 'వారసత్వాన్ని ముందుకుతీసుకెళ్లే అద్భుత క్షణం' అంటూ వరుస పోస్ట్‌లు పెట్టారు. తాజాగా మోక్షజ్ఞ లుక్‌ను పంచుకొని తన తర్వాత సినిమా హీరో అంటూ బాలయ్య వారసుడిని పరిచయం చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రెండో ప్రాజెక్ట్‌గా రానున్న సినిమాలో మోక్షజ్ఞ అలరించనున్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఏడాదికి ఒక సినిమా కచ్చితంగా విడుదల చేస్తానని ఆయన చెప్పారు. ఇప్పుడు ఈ సినిమా కథ ఏమై ఉంటుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో మరో మూవీ




ఇటీవలే సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని. ఆగస్టు 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వచ్చిన చిత్రం అంటే సుందరానికి. ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే రెండోసారి వచ్చిన సరిపోదా శనివారం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇదిలా ఉంటే నాని, వివేక్ ఆత్రేయ ముచ్చటగా మూడో సినిమా చేయబోతున్నారా..? అంటే తాజా అప్‌డేట్ అవుననే చెబుతోంది. ఈ మూవీ సక్సెస్ మీట్‌లో నాని మాట్లాడుతూ.. సినిమాను విజయవంతం చేసిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశాడు. అంతేకాదు తాను వివేక్ ఆత్రేయతో మరో సినిమా కూడా చేయబోతున్నానని ప్రకటించాడు. రాబోయే సినిమా కామెడీ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతుందని కూడా చెప్పి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. ఈ కామెంట్స్‌తో నానిని ఇక ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్‌లో చూసేయొచ్చని తెగ సంబరాలు చేసుకుంటున్నారు అభిమానులు, మూవీ లవర్స్. నాని ఇప్పటికే హిట్ 3 సినిమా ప్రకటించాడని తెలిసిందే.హిట్ ఫ్రాంఛైజీలో శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మే 1 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా చేయబోతుండగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్

సాయి దుర్గ తేజ్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ రోహిత్ కేపీ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైంది.

మేకర్స్ చాలా రోజుల తర్వాత కొత్త అప్‌డేట్ అందించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోన్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఐశ్వర్యలక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వసంత పాత్ర లుక్ షేర్ చేశారు.




నిర్మానుష్య ప్రదేశంలో కనిపిస్తున్న ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో సాయి తేజ్ ఒక యోధుడి పాత్రలో నటిస్తున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ప్రస్తుతం ఈమూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది.

# హీరో రాజ్ తరుణ్, లావణ్య కేసులో బిగ్ ట్విస్ట్

## - లావణ్యతో రాజ్‌తరుణ్ పదేళ్లు సహజీవనం చేసినట్లు గుర్తింపు

హీరో రాజ్ తరుణ్, లావణ్య కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. రాజ్ తరుణ్ తనకు కావాలని లావణ్య చెబుతోంది. మరోవైపు పోలీసులు ఈ కేసులో రాజ్ తరుణ్ నిందితుడేనని చెబుతున్నారు. రాజ్ తరుణ్, లావణ్య పదేళ్ల పాటు సహ జీవనం చేశారని కూడా పోలీసులు చెబుతున్నారు. రాజ్‌తరుణ్–లావణ్య కేసులో పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఛార్జ్‌షీట్‌లో రాజ్‌తరుణ్‌ను పోలీసులు నిందితుడిగా చేర్చారు. లావణ్యతో రాజ్‌తరుణ్ పదేళ్లు సహజీవనం చేసినట్లు పేర్కొన్నారు. పదేళ్లపాటు రాజ్‌తరుణ్–లావణ్య ఒకే ఇంట్లో ఉన్నారని చార్జిషీట్‌లో తెలిపారు. లావణ్య చెబుతున్న దాంట్లో వాస్తవాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. లావణ్య ఇంటి వద్ద పోలీసులు సాక్ష్యాలు సేకరించారు. ఇప్పటికే ఈ కేసులో రాజ్‌తరుణ్ ముందస్తు బెయిల్ తీసుకున్నాడు. అయితే ఈ విషయమై ఏబీఎన్‌తో లావణ్య మాట్లాడుతూ.. రాజ్ తరుణ్‌పై ఛార్జ్ షీట్ దాఖలు చేయడం శుభ పరిణామమని తెలిపింది. తనను ఎన్నో మాటలు అన్నారని.. చివరికి న్యాయం గెలుస్తుందని తాను భావిస్తున్నానని పేర్కొంది. రాజ్ తరుణ్‌కి వ్యతిరేకంగా వెళ్లాలని తనకు లేదని తెలిపింది. తనకు రాజ్ తరుణ్ కావాలని పేర్కొంది. రాజ్ తరుణ్ ఇంటి నుంచి వెళ్లిపోయిన తర్వాత మానసికంగా ఎంతో బాధపడ్డానని వెల్లడిచింది. శేఖర్ భాష అనే వ్యక్తిని అస్త్రంగా ఉపయోగించి తనపై ఎన్నో నిందలు వేశారని లావణ్య పేర్కొంది.÷ాజ్ తరుణ్ శిక్ష అనుభవించాలని తాను కోరుకోను, కానీ తనకు న్యాయం చేయాలని కోరుకుంటున్నానని వెల్లడించింది. రాజ్ తరుణ్, తాను పదేళ్లపాటు కలిసి సంసారం చేశామనేది అనేది వాస్తవమని లావణ్య తెలిపింది. వాటికి సంబంధించిన ఆధారాలన్నీ పోలీసులకు ఇచ్చానని వెల్లడించింది. హీరోయిన్ మాల్వి మల్హోత్రా వల్ల తనను రాజ్ తరుణ్ వదిలించుకోవాలని చూశాడని పేర్కొంది. కేసును తప్పుదోవ పట్టించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని తెలిపింది. మాల్వి మల్హోత్రా రాజ్ తరుణ్ ఇద్దరికీ ఎ్గ÷ర్ ఉందని మరోమారు లావణ్య తెలిపింది. వాటికి సంబంధించిన ఆధారాలను సైతం పోలీసులకు ఇచ్చానని లావణ్య వెల్లడించింది.





# మనం మేందు జాగ్రత్త పడాలి

## - క్యాస్టింగ్ కౌచ్‌పై ఆదాశర్మ

ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అంశంపై అదా శర్మ స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఎప్పుడైన క్యాస్టింగ్ కౌచ్‌ను ఎదుర్కొన్నారా..? అన్న ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం చెప్పారు. 'నిజం చెప్పాలంటే.. నేను నేల మీదనే కూర్చున్నాను.. సోఫా(కౌచ్)లో కూర్చోవాలని అనుకోలేదు' అన్నారు. 'మనం సినిమాల్లో యాక్షన్ సన్నివేశాల్లో నటించేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తామో.. ఎవరైనా మనతో తప్పుగా ప్రవర్తించాలని చూస్తే అంతే వేగంగా కనిపెట్టాలి. ఆ సమయంలో మనం ఏం చేయాలనేదానిపైనే దృష్టి పెట్టాలి. పక్కవారి అభిప్రాయాలను తీసుకోకూడదు. ఏ రంగంలోనైనా సపోర్ట్ నెట్‌వర్క్ కలిగి ఉండడం ముఖ్యం. నాకు మద్దతు ఇచ్చేవారు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నందుకు సంతోషిస్తున్నాను' అని వివరించారు. 2008 నుంచి ప్రారంభమైన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నట్లు అదా వివరించారు. ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ ధైర్యంగా ముందుకు సాగినట్లు చెప్పారు. 'హార్ట్ ఎటాక్'తో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు నటి అదాశర్మ. 'సన్నాఫ్ సత్యమూర్తి', 'గరం', 'క్షణం', 'కల్కి' చిత్రాల్లో నటించారు. గతేడాది విడుదలైన 'కేరళ స్టోరీ' ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అదా నటించిన 'ది గేమ్ ఆఫ్ గిర్గిత్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సినీ గేయరచయిత వడ్డేపల్లి కృష్ణ కన్నుమూత



ప్రముఖ సినీ గీత రచయిత వడ్డేపల్లి కృష్ణ-76 కన్నుమూశారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితమే ఆయన తెలుగు సినీ రచయితల సంఘం ఆయన్ని జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. వడ్డేపల్లి కృష్ణ సిరిసిల్లలో చేనేత కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్ నాగోల్‌లో స్థిరపడ్డారు. తొలుత పోస్టుమెన్ ఉద్యోగం చేశారు. 'పిల్ల జమీందార్' చిత్రంలో 'నీ చూపులోన విరజాజి వాన', 'భైరవ ద్వీపం' చిత్రంలో అంబా శాంభవి లాంటి ఆణిముత్యాల్లాంటి పాటలను రచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జయ జయహే తెలంగాణ నృత్య రూపకం రచించగా అన్ని వేదికలపైనా ఆ నృత్య రూపకం మార్మోగింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు వడ్డేపల్లి. దర్శకుడిగా రెండు సినిమాలు చేశారు. ఆయన దర్శకత్వం వహించిన 'ఎక్కడికి వెళ్తుందో మనసు' చిత్రంలో సాయికుమార్ హీరోగా నటించారు. బలగం సినిమాలో స్వయంగా నటించారు. ఆయన దర్శకత్వం వహించి నిర్మించిన గోభాగ్యం షార్ట్ ఫిల్మ్‌కి అంతర్జాతీయంగా పలు పురస్కారాలు దక్కాయి. సి. నారాయణ రెడ్డి ఏంటో ఇష్టపడే వ్యక్తి రచయిత వడ్డేపల్లి కృష్ణ. బతుకమ్మ, రామప్ప రమణీయం లాంటి అనేక లఘు చిత్రాలకు నంది పురస్కారాలు అందుకున్నారు. పది వేల లలిత గీతాలను పరిశీలించి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆయన రాసిన వందల్లో లలిత గీతాలను ఆకాశవాణి, దూరదర్శన్‌లో ప్రసారమయ్యాయి. 40కి పైగా నృత్య రూపకాలు రాశారు. ఎన్నో పుస్తకాలు ప్రచురించారు. వడ్డేపల్లి కృష్ణ మరణం పట్ల సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# ప్రవీణ్ కుమార్ గోల్డెన్ జంప్

భారత్ పారా ఒలింపిక్స్ లో తన అత్యధిక స్వర్ణాల రికార్డును అధిగమించింది. గత టోక్యో పారా ఒలింపిక్ క్రీడల్లో భారత్ 5 పసిడి పతకాలు చేజిక్కించుకుంది. ఇప్పుడు పారిస్ లో 6 గోల్డ్ మెడల్స్ తో ఆ రికార్డును సవరించింది. భారత్ కు రికార్డు స్వర్ణం అందించిన హైజంపర్ ప్రవీణ్ కుమార్ ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. తన సంకల్పం, దృఢదీక్షతో మన దేశానికి కీర్తి సాధించిపెట్టాడని కొనియాడారు. ప్రవీణ్ కుమార్ ఘనతను చూసి దేశం గర్విస్తోందని మోదీ ట్వీట్ చేశారు.

# తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

నాయకత్వం ఖరారు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ లోకి వచ్చిన సమయం నుంచి పీసీసీ అధ్యక్షుడుగా సీఎం అయిన సమయంలోనూ మహేష్ పూర్తి మద్దతుగా నిలిచారు. రేవంత్ కు వ్యతిరేకంగా నాడు పార్టీలో వ్యతిరేక గళం వినిపించిన వారికి ధీటుగా మహేష్ సమాధానం ఇచ్చారు. దీంతో, తన లక్ష్యాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లే క్రమంలో రేవంత్ టీపీసీసీ చీఫ్ గా మహేష్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## ఏఐసీసీ నిర్ణయం వెనుక

అయినా ఏఐసీసీ టీపీసీసీ నియామకం పైన సుదీర్ఘ కసరత్తు చేసింది. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, ఉత్తమ్ తో సుదీర్ఘ మంతనాలు సాగించింది. సామాజిక సమీకరణాల ఆధారంగా టీపీసీసీ చీఫ్ నియామకం చేయాలని నిర్ణయించింది. బీసీ, గిరిజన, ఎస్సీ నేతల నుంచి ముగ్గురు పేర్ల పైన చర్చ జరిగింది. తెలంగాణలో వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా వ్యవహరించాలని నిర్ణయించింది. అందులో భాగంగా రేవంత్ కు సహకారం అందిస్తూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు మిషన్ 2028 లక్ష్యంగా టీపీసీసీ చీఫ్ ఎంపిక ఉండాలని పార్టీ కసరత్తు చేసింది.

## మిషన్ 2028

దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎన్ఎస్‌యూఐ నుంచి అనేక హోదాల్లో మహేష్ కాంగ్రెస్ లో పని చేసారు. రేవంత్ సీఎం అయిన తరువాత మహేష్ ఫేట్ మారిపోయింది. ఈ ఏడాది జనవరి 29న తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. ఇక ఇప్పుడు టీపీసీసీ చీఫ్‌గా పదవిని అలంకరించబోతున్నారు. టీపీసీసీ పదవి బీసీ వర్గానికి ఇవ్వటంతో ఇక ఇప్పుడు మహేష్ గౌడ్ రేవంత్ తో కలిసి త్వరలో జరిగే స్థానిక సంస్థల్లోనూ 2028 ఎన్నికల లక్ష్యంగా రేవంత్ తో కలిసి పార్టీని ముందుకు నడిపించాల్సి ఉంటుంది.

## ఇదీ రాజకీయ నేపథ్యం

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 1966, ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండలం రహత్ నగర్‌లో జన్మించారు. డిగ్రీ చదివే రోజుల్లో విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. 2013 – 14 సమయంలో ఏపీ గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా చేశారు.? 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.? 2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించగా.. అధిష్టానం మైనార్టీలకు కేటాయించడంతో మహేష్ కుమార్ పోటీ నుంచి తప్పుకొన్నారు. సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. 2021 జూన్ 26న పీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023లో టీపీసీసీ ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు.? తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక కాంగ్రెస్ అధిష్టానం ఆయన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీల నుంచి ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమే అయ్యింది. ఈ ఏడాది జనవరి 31న ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. ఇప్పుడు ఏఐసీసీ చీఫ్‌గా నియమితులయ్యారు.

# హస్తం గూటికి మల్లయోధులు

పోటీ చేసే అవకాశం దక్కనుంది. వినీష్ ఒలంపిక్స్ నుండి స్వదేశానికి వచ్చిన రోజే కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. తర్వాత వీరిద్దరూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలిశారు. గతంలో వినీష్ ఫోగట్ సోదరి బీజేపీ నుండి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు కూడా బీజేపీ నుంచి వీరికి ఆఫర్ వచ్చినా కాంగ్రెస్ లోనే చేరాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.వినేష్ ఫోగట్ గతంలో బీజేపీ నేత అయిన రెజ్లింగ్ ఫెడరేషన్ లో చక్రం తిప్పే బ్రిజ్ భూషణ్ కు వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఆయన లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని రెజ్లర్లు అందరూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఆ ఆందోళనలో వినేష్ ఫోగట్ కూడా కీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలో క్రీడాకారులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారు. అందుకే ఇప్పుడు బీజేపీ వైపు ఆమె ఆసక్తి చూపించలేదని తెలుస్తోంది. అదే సమయంలో హర్యానాలో బీజేపీ కన్నా కాంగ్రెస్ అయితేనే మంచి రాజకీయ భవిష్యత్ ఉంటుందన్న ఉద్దేశంతో ఆ పార్టీలో చేరినట్లుగా చెబుతున్నారు. హర్యానాలో భజరంగ్ పూనియా, వినేష్ ఫోగట్ లకు మంచి క్రేజ్ ఉంది. ఆ రాష్ట్రంలో రెజ్లింగ్ పై యువతకు ఆసక్తి ఎక్కువ. అక్కడి యువత వీరిని రోల్ మోడల్స్ గా తీసుకుంటారు. అందుకే ఈ ఇద్దరు రెజ్లర్ల వల్ల భారీగా మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ప్రస్తుతం హర్యానాలో బీజేపీ అధికారంలో ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తులు పెట్టుకుని అయినా ఈ సారి అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది.

# జిట్టా బాలకృష్ణ కన్నుమూత

జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం తనకు దిగ్భ్రాంతి కలిగించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. బాలకృష్ణారెడ్డి తనకు మిత్రుడని, సన్నిహితుడని చెప్పారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అని పేర్కొన్నారు. అకాల మరణం చెందిన జిట్టా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరోవైపు, బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతాపం తెలిపారు. జిట్టా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలకృష్ణారెడ్డి అకాల మరణం బాధాకరమన్నారు.బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. జిట్టా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ సాధన పోరాటంలో జిట్టా క్రియాశీలకంగా పాల్గొన్నారని కేసీఆర్ తెలిపారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలు జిట్టా మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో జిట్టా బాలకృష్ణ రెడ్డి కీలక పాత్ర పోషించారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పలు దఫాలుగా ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ.. ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడారు. జిల్లాలో ఆయనకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. ఢిల్లీ, హైదరాబాద్, భువనగిరిలో తెలంగాణ సంస్కృతినీ, జాతరలను, ఉత్సవాలను నిర్వహించారు. గతంలో మూసీ ప్రక్షాలన కోసం పాదయాత్ర, బునాది గాని కాల్వ కోసం ఆమరణ నిరహార దీక్ష చేశారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో స్వంత ఖర్చులతో గ్రామాల్లో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరయ్యారు.

# కేసీఆర్ నవగ్రహ మహాయాగం

చేయటం వెనుక కారణాలేంటంటూ అటు బీఆర్ఎస్ శ్రేణులతో పాటు రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాలని, ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఇలా ప్రత్యేక సందర్భాల్లో యాగాలు నిర్వహించిన గులాబీ బాస్ ఇప్పుడు ఈ యాగం చేయటం వెనుక కూడా బలమైన కారణం ఏంటా అన్న దానిపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అసెంబ్లీ ఎన్నికలు తర్వాత నుంచి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు బలహీనపడిపోతోంది. అంతేకాకుండా రాజకీయ వాతావరణం కూడా పూర్తిగా ప్రతికూలంగా మారిపోతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కనీసం ఒక్క సీటు కూడా గెలవకపోవటమే ఈ పరిస్థితులకు నిదర్శనం. అయితే తమ పార్టీకి పునర్ వైభవం వచ్చేందుకే కేసీఆర్ ఈ యాగం చేస్తున్నట్టుగా పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుమారు 5 నెలల పాటు తీహార్ జైలులో జ్యుడీషియల్ ఖైదీగా ఉండి మొన్ననే బెయిల్ మీద బయటికి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టు కాగా అతికష్టం మీద ఐదున్నర నెలల తర్వాత షరతులతో కూడిన బెయిల్ రావటం గమనార్హం. ఈ క్రమంలోనే కవిత రెండు సార్లు అనారోగ్యానికి కూడా లోనయ్యారు. ఈ నేపథ్యంలోనే.. కవితకు ఇప్పుడు గడ్డుకాలం నడుస్తోందని జాతకపరంగా కొన్ని గ్రహాల కదలికలు సరిగ్గాలేవని అందుకు కొన్ని ఉపచర్యలు చేయాల్సి ఉంటుందని పండితులు సూచించారని అందుకే నవగ్రహ యాగం ఆచరిస్తున్నట్టు కల్వకుంట్ల కుటుంబానికి దగ్గరైన సన్నిహితులు చెప్తున్నారు. ఇన్ని రోజులు అటు పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండగా కవిత కూడా జైలులో ఉండటం పైగా గులాబీ బాస్ కేసీఆర్ ఆరోగ్యం కూడా అంతగా సహకరించకపోవటం వీటన్నింటి దృష్ట్యా కొంత గడ్డు కాలం నడించింది. అయితే ఇప్పుడు కవిత విడుదలవటం కేసీఆర్ ఆరోగ్యం కూడా పూర్తిగా మెరుగవటంతో పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చిందని ఇక గ్రహదోషాలకు ఉపచారం కూడా నిర్వహించి స్థానిక సంస్థలకు ముందు రెట్టింపు ఉత్సాహంతో రంగంలోకి దిగాలని కేసీఆర్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కేసీఆర్ ఊరూరా బస్సు యాత్రలు చేస్తారని పార్టీ వర్గాల్లో టాక్ కూడా నడుస్తోంది. ఈ యాత్రకు సంబంధించిన షెడ్యూల్ కూడా వినాయక చవితి రోజున ప్రకటించే అవకాశం కూడా ఉందని అనుకుంటున్నారు.

# హైదరాబాద్‌లో విస్కీ ఐస్‌క్రీమ్

యువతను మత్తుకు అలవాటు చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో విస్కీ ఐస్‌క్రీమ్‌లు దందా వెలుగులోకి వచ్చింది. జూబ్లీహిల్స్‌లోని ఓ పార్లర్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించడంతో ఈ ఐస్‌క్రీమ్‌ల గుట్టురట్టయ్యింది. రోడ్డు నెంబరు 1 లో వన్ అండ్ ఫైవ్ పార్లర్‌లో ఎక్సైజ్ పోలీసులు సోదాలు నిర్వహించగా విస్కీ ఐస్‌క్రీమ్‌లు బయటపడ్డాయి. ఐస్‌క్రీమ్‌లో పేపర్ విస్కీ కలిపి అమ్ముతున్నట్టు గుర్తించారు.ఈ దందాకు పాల్పడుతోన్న విస్కీ కలిసి అమ్ముతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వన్‌అండ్ ఫైవ్ పార్లర్ నిర్వాహకులు దయాకర్‌రెడ్డి, శోభన్‌లను అదుపులోకి తీసుకున్నారు. 60 గ్రాముల ఐస్?క్రీమ్?లో 100 మిల్లీలీటర్ల విస్కీని కలుపుతున్నట్టు గుర్తించారు. సోదాల సమయంలో 11.5 కేజీల విస్కీ ఐస్ క్రీమ్స్‌ను పోలీసులు స్వాధీనం చేస్తున్నారు. 1 అండ్ 5 అరికో కేఫ్ ఐస్ క్రీమ్ పార్లర్‌లో గుట్టుచప్పుడు కాకుండా ఈ అమ్మకాలు సాగిస్తున్నట్టు తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. టెస్ట్ బాగుండటంతో అది విస్కీ కలిపిన ఐస్‌క్రీమ్ అని తెలియక యువత, పిల్లలు దాని కోసం ఎగబడుతున్నారు. కాగా, హైదరాబాద్‌లో డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ముఠాలు కొత్తదారులు వెదుకుతున్నాయి. ఇందులో భాగంగానే ఎవరికీ అనుమానం రాకుండా చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో ఇలా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నాయి. పబ్‌లపై కూడా నిఘా పెరగడంతో పెద్దర్లు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.గత నెలలో కిరాణాకొట్టులో గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ) పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని గోప్నియాకి చెందిన పివేస్ అలియాస్ ప్రైవేష్ బతుకుదెరువు కోసం కొన్నేళ్ల కిందట హైదరాబాద్‌కు వచ్చి ఐడీపీఎల్ బాలానగర్‌లో నివాసం ఉంటున్నారు. పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని సుభా నగర్‌లో కిరాణా షాపు నడుతున్న అతడికి ఆశించిన మేర ఆదాయం లేకపోవడంతో గంజాయి విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. దీతో యూపీ నుంచి అక్రమంగా గంజాయి చాక్లెట్లను నగరానికి తీసుకొచ్చి స్కూల్, కాలేజీ విద్యార్థులు, యువత, దినసరి కూలీలకు విక్రయిస్తున్నాడు.

# ఏపీలానే తెలంగాణకు సాయం చేయాలి

సాయం చేస్తారో తెలంగాణ రాష్ట్రానికి కూడా అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం రేవంత్ కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటోలతో వివరించారు. భారీ వర్షాలతో వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని, రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలు స్తంభించాయని ముఖ్యమంత్రి రేవంత్ కేంద్రమంత్రికి వివరించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని సీఎం తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10 వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ చెప్పారు.విపత్తుల సమయంలో ప్రజలకు సాయమందించే విషయంలో పార్టీలు, రాజకీయాలు ఉండవని కేంద్ర మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సచివాయలంలో జరిగిన సమీక్షలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. గురువారం ఏపీలో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి, పర్యటించారు. బాధితులను పరామర్శించారు.

# గేబియాన్ బుట్టల ద్వారా గండ్లను పూడ్చుతాం

పూడ్చివేయగా.. మైలవరం నియోజకవర్గం కొండపల్లి కవులూరు వద్ద గండిని పూడ్చివేత పనులను ఆర్మీ ఇంజినీరింగ్ టాస్క్ ఫోర్స్ వింగ్, రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## ఆర్మీ కీలక ప్రకటన

బుడమేరు గండ్ల వద్ద సమస్య పరిష్కరించేందుకు పలు చర్యలు చేపట్టినట్లు ఆర్మీ సిబ్బంది తెలిపారు. గండ్లను గేబియాన్ బుట్టల (ఇనుప చువ్వలతో బుట్టలా చేసి దానిని పెద్ద రాళ్లు, ఇసుక బస్తాలతో నింపే ప్రక్రియ) ద్వారా పూడ్చాలని నిర్ణయించినట్లు సైన్యం వెల్లడించింది. 'బుడమేరుకు గండ్లు పడిన చోట 10 నుంచి 15 మీటర్ల వెడల్పు ఉన్నట్లు గుర్తించాం. మూడో గండి 80 నుంచి 100 మీటర్ల ఉంది. వీటిని గేబియాన్ బుట్టలతో పూడుస్తాం. తొలుత గేబియాన్ బుట్టలు పేర్చి తర్వాత రాళ్లు వేస్తాం. బుట్టలను పటిష్టంగా ఉంచేలా 4 మీటర్ల వరకూ రక్షిత కట్ట నిర్మిస్తాం. స్థానికంగా గేబియాన్ బుట్టలను తయారుచేస్తున్నారు. ఇసుక సంచులతో నింపి హెస్కో బుట్టలు వాడుతాం. గండ్లను పూడ్చేందుకు ఆర్మీ హెచ్‌ఏడీఆర్ బృందం పనిచేస్తోంది.' అని ఆర్మీ అధికారులు వెల్లడించారు. కాగా, భారీ వర్షాలకు వరద పోటెత్తగా బుడమేరు మళ్లింపు కాలువకు 3 రోజుల క్రితం గండ్లు పడ్డాయి. ఎడమగట్టు 3 చోట్ల తెగిపోగా కుడిగట్టుకు ఏడుచోట్ల గండ్లు పడ్డాయి. ఈ నీరంతా విజయవాడ నగరంతో పాటు దిగువనున్న గ్రామాలు, పంట పొలాల్లోకి పోటెత్తుతోంది. గండ్లను పూడ్చితే వరద ప్రవాహం పూర్తిగా తగ్గే అవకాశం ఉంది. ఈ క్రమంలో మంత్రి నిమ్మల బుధవారం నుంచే వరద నియంత్రణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం రాత్రి వరకూ ఈలప్రోలు, కవులూరు వద్ద గండ్లకు మరమ్మతులు పూర్తయ్యాయి. అనంతరం రాయనగర్ నుంచి సింగ్ నగర్ వైపు వరద పోటెత్తగా ఆ ప్రాంతంలో గండ్ల పూడ్చివేతకు చర్యలు చేపట్టారు.

## సీఎం ఏరియల్ సర్వే

మరోవైపు, సీఎం చంద్రబాబు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం ఏరియల్ సర్వే చేశారు. బుడమేరు డ్రైన్, కొల్లేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. వరద ప్రవాహం, ముంపు, గండ్లు పడిన ప్రాంతాలను సర్వే చేశారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నదీ ప్రవాహాన్ని పరిశీలించారు.

# తప్పనిసరి పరిస్థితుల్లోనే సచివాలయానికి వెళ్లా

కూడిన సమస్య కాదని, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్డీఆర్ఎఫ్ నిధులు రూ. 1,345 కోట్లు ఉన్నాయని, ఈ నిధులను గత ప్రభుత్వం వాడుకోలేకపోయిందని అన్నారు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏపీ, తెలంగాణను ఆదుకుంటామని చెప్పారని తెలిపారు.

ప్రధానితో చర్చించి సాయం అందించనున్నట్లు చెప్పారు. కేంద్ర బృందం కూడా తెలంగాణలో పర్యటించే అవకాశం ఉందన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి, రాజకీయాలు పక్కనపెట్టి తప్పనిసరి పరిస్థితుల్లోనే సచివాలయానికి వెళ్లానని బండి సంజయ్ తెలిపారు. సెక్రటేరియట్‌లో మూడంతస్తుల్లో డోమ్‌లే ఉన్నాయని.. తాము అధికారంలోకి వస్తే వాటిని కూల్చేసి మార్పులు చేస్తామని చెప్పారు. కాగా, గతంలో వరదలు వచ్చినప్పుడు ఎప్పుడూ గత ప్రభుత్వం కేంద్రమంత్రుల్ని పిలవలేదని, కలవలేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కేసీఆర్ దశమ గ్రహమని, ఆయన నవగ్రహ యాగాలు కాదు దశ గ్రహ యాగాలని వ్యంగ్యాస్త్రాల సంధించారు.

# ఏపీలో వరదలపై ఒక్క రూపాయి ఇవ్వలేదు

మంత్రి, ఆర్మీ మూడో గండి పూడ్చే పనుల్లో బిజీగా ఉన్నారు.7100 మంది సానిటేషన్ వర్కర్స్ 24 గంటలు పని చేస్తున్నారు. 12 వేల మెట్రిక్ టన్నుల వేస్ట్ ని డిస్పోజ్ చేశాం. 458 కిలోమీటర్ల రోడ్డు క్లీన్ చేపించాం. 110 ఫైర్ ఇంజిన్లు పనిచేస్తున్నాయి. 10 వేల టార్గెట్ పెట్టుకోగా ఇప్పటికీ 4వేల ఇండ్ల పని పూర్తయింది. విద్యుత్ ను తిరిగి తీసుకొచ్చాం. షార్ట్ సర్క్యూట్ అవుతుందన్న కారణంగా కొన్ని ఇండ్లకు విద్యుత్ ఇవ్వడం లేదు.

160 మెడికల్ క్యాంపులు పెట్టి, 54 వేల మంది వరకు ట్రీట్మెంట్ అందించాం. 681 వాహనాలు పని చేస్తున్నాయి. బస్సులు, ట్రాక్టర్లు, జేసీబీలు గ్రౌండ్ లెవల్ పని చేస్తున్నాయి. ఇవి కాకుండా 1300 ఇతర వాహనాలు, పవర్ బోట్లు సైతం 28 మంది చనిపోయారని నిర్ధారించాం. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించాం. పాలు, వాటర్ బాటిళ్లు, బిస్కట్లు 3వేల మందికి ఈరోజే ఇచ్చాం. చిన్న చిన్న పనులుంటే బయటకు వెల్లడానికి ఫ్రీ బస్సులు ఏర్పాటుచేశాం. మూడు రోజుల్లో ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం నిత్యావసర వస్తువులు ఇచ్చే విధంగా చూస్తున్నాం. ఈ నిత్యావసర వస్తువులు ఇచ్చిన రోజు, డ్రై ఫుడ్ కింద, మరో కిట్ కూడా ఇస్తాం. ఈ ప్యాకేజి మీకు వచ్చే వరకు, ఆహారం కూడా సరఫరా చేస్తాం.

కుటుంబానికి 25 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ చక్కర, 1 లీటర్ పామాయిల్, 2 కేజీల బంగాళాదుంపలు, 2 కేజీల ఉల్లిపాయలు అందిస్తున్నాం. చిన్నాపెద్దా వ్యత్యాసం లేకుండా అందరికీ ఇవి ఇస్తున్నాం. ప్రకృతికి ఏ తేడా లేకుండా అందరి మీద ప్రభావం చూపించింది. ప్రజలు ఇచ్చే ఫీడ్ బ్యాక్ బట్టి అప్పటివరకూ ఫుడ్ అందిస్తామని' ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ ప్రారంభం

వరద బాధితులకు ఉచిత నిత్యావసర సరుకులైన బియ్యం, కందిపప్పు, చక్కెర, పామాయిల్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. మధురా నగర్ లో ముంపు బాధితులను పరామర్శించిన అనంతరం సింగ్ నగర్ లో 6 పదార్థాలతో కూడిన కిట్ ను ప్రజలకు సీఎం చంద్రబాబు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షణీయం

**– కూకట్ పల్లి మాజీ అద్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఏఐసీసీ అధిష్ఠాన వర్గం ఆదేశాల మేరకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామని, ప్రస్తుత టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహేష్ కుమార్ గౌడ్ పార్టీకి చేసిన ఎనలేని సేవలను అధిష్టానం గుర్తించి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పట్టణ మాజీ అద్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతటఅవే వస్తాయని అందుకు మహేష్ కుమార్ గౌడ్ దీనికి నిదర్శనం అన్నారు. మహేష్ కుమార్ గౌడ్, రేవంత్ రెడ్డి ధీంతో ఇరువురు పార్టీని, ప్రభుత్వాన్ని జోడెడ్లలాగా ముందుకు తీసుకు వెళ్తారనే దాంట్లో ఎలాంటి సందేహమూ లేదన్నారు. ప్రధానంగా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని, కష్టపడి పని చేసే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తూ, మహేష్ కుమార్ గౌడ్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# అరుణోదయ మహిళా స్వశక్తి సంఘం

**పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి మెప్మా ద్వార 21వ వార్డు అరుణోదయ మహిళ స్వశక్తి సంఘం సభ్యురాలు పల్లెర్ల సౌజన్య వారు 4.5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్ట్ మొబైల్ టిఫిన్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ శ్రీ కోయశ్రీ హర్ష ,జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ ప్రారంభించడాము జరిగింది ఈకార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ,రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ %జ౦%. శ్రీకాంత్ ,మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, సుల్తానబాద్ మేనేజర్ అలీం , కౌన్సిలర్ గాదె మాధవి మెప్మా ఏడి ఎం సి మౌనిక మెప్మా ఆర్పీలు,ఓబీలు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలి

**– మెదక్‌లో పోషక మాసోత్సవంలో సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార దశ బాలికలకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఐసీడీఎస్ ఏసీడీపీవో వెంకటరమణమ్మ సూపర్‌వైజర్లు జయంతి, విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ, జంబికుంట కాలనీల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో పోషక మాసోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేకంగా నిర్వహించిన సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా కేంద్రాల్లో ముఖ్య అతిధులుగా ఏసీడీపీవో వెంకట రమణమ్మ, సూపర్‌వైజర్లు జయంతి, విజయలక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ ఏసీడీపీవో వెంకటరమణమ్మ మాట్లాడుతూ. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ చిన్నారుల నుంచి గర్భిణులు, బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తోందని..గర్భిణిగా ఉన్న సమయం నుంచి బిడ్డ పుట్టేవరకు టీకాలు ఇవ్వడం, కాన్పు జరిగేంత వరకు ఎన్నో సేవలందిస్తున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న వెంటనే వారికి పౌష్టికాహారం అందించడంతో పాటు కావాల్సిన సదుపాయాలు సైతం సమకూరుస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు శిరీష, అశ్విని, రేణుక, స్మరణ, మమత, శివరాణి, గుణశ్రీ, మమత, సిద్ధమ్మ, వినోద తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం కోరల్లో గ్రేటర్ హైదరాబాద్

**- కాలం చెల్లిన, ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైనే - ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతో పెరుగుతున్న సమస్య**
**- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్ లో పెరిగిన పొల్యూషన్**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాలుష్యం కలిగించే వాహనాలపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ప్రత్యేక చట్టం చేయాలి. హైదరాబాద్ రోడ్లు కాలుష్యానికి కేంద్రంగా మారుతున్నాయి, అనేక వాహనాలు, ప్రత్యేకించి ఏడు సీట్లు ఉండే ఆటోల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు ఫిట్నెస్ పూర్తిస్థాయి లేకపోవడంతో గ్రేటర్ నగరంలో పొల్యూషన్ సమస్య మరింత తీవ్రమైంది. వాహనాలు, వీటిలో చాలా వరకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు లేవు, హెడ్‌లైట్లు లేకుండా పనిచేస్తాయి. కనిపించే విధంగా ప్రమాదాలు జరిగే స్థితిలో ఉన్నాయి. కాలం చెల్లిన వాహనాలు నిర్వహణ లేని వాహనాలు ఆక్యుఫెన్సీ లేని వాహనాలతో ఇవి నగరం యొక్క కాలుష్య స్థాయిలకు గణనీయంగా పెరగడానికి దోహదపడుతున్నాయి. విస్తారమైన చెట్ల పెంపకం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ, ఈ వాహనాల నుండి అపరిమితమైన కాలుష్యం రావడంతో ఎన్ని కార్యక్రమాలు చేసిన ఎంత డబ్బు ఖర్చు చేసినా ఆశించిన స్థాయిలో ఫలితం దక్కడం లేదు. పొల్యూషన్ సర్టిఫికెట్లు కూడా డూప్లికేట్ గా మారాయి కేవలం ప్రభుత్వ నియవ నిబంధనలలో ఉంది కాబట్టే సర్టిఫికెట్ కొంటున్నారు. కఠినంగా పొల్యూషన్ పరీక్షలు ఎక్కడ నిర్వహించడం లేదనేది బహిరంగ రహస్యమే.హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పొల్యూషన్ కట్టడి పై ఉన్న నియమనిబంధనలను కఠినంగా అమలు చేయకపోవడంపై స్థానికులు, పర్యావరణ కార్యకర్తలు, ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు . ఇలాంటి వాహనాలు నిరంతరంగా నడపటం వల్ల ప్రజలకు ప్రజారోగ్యానికి ప్రమాదం వాటిల్లడమే కాకుండా పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన మన రాష్ట్రానికి తెలంగాణ ప్రభుత్వ నిబద్ధతకు విరుద్ధం అని చెప్పవచ్చు . రోడ్డుపై ఇష్టారాజ్యాగా కాలుష్య కారక వాహనాలు ఉండటం వల్ల గాలి నాణ్యతపై ప్రభావం పడటమే కాకుండా వాహన నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి.తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తక్షణమే నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడం అత్యవసరం వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల కోసం కఠినమైన తనిఖీలు, రెగ్యులర్ ఎమిషన్ టెస్టింగ్ ఉల్లంఘించినవారికి కఠిన శిక్ష జరిమానాలు ఆలస్యం లేకుండా అమలు చేయాలి. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా చెట్ల పెంపకం ఇతర పర్యావరణ కార్యక్రమాల ప్రయోజనాలు వాహన కాలుష్యం యొక్క ప్రతికూల ప్రభావాలతో కప్పివేయబడకుండా అధికారులు నిర్ధారించగలరు.హైదరాబాద్‌లో పరిశుభ్రమైన, సురక్షితమైన స్థిరమైన పట్టణ వాతావరణం అవసరం స్పష్టంగా ఉంది. సమర్థవంతమైన నియంత్రణ చర్యలు పటిష్టమైన అమలుతో ప్రభుత్వం కాలుష్య స్థాయిలను గణనీయంగా తగ్గించగలదు. పౌరులందరి జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని ఢిల్లీ తరహా మన హైదరాబాద్ కాకూడదు అని ప్రజలు కోరుకుంటున్నారు.

# తెలంగాణకు మరో రెండ్రోజులు వర్షసూచన

**- పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం**
**- శాంతించిన గోదావరి..ఉరకలేస్తున్న కృష్ణమ్మ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** గత వారం రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. మరో రెండు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 7, 8వ తేదీల్లో యతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ఎగువ నుంచి వరద తగ్గడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 42.2 అడుగుల వద్ద వరద ప్రవహిస్తుండడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. శుక్రవారం రాత్రికి మరింతగా వరద తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే తాలిపేరుకు ఎగువ నుంచి వరద వస్తుండడంతో అధికారులు 24 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. 17,704 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరిలోకి వదిలారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 74 మీటర్లు కాగా.. ప్రస్తుతం 69.90 మీటర్ల మేర నీరు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు. మరోవైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం స్పిల్ వే ద్వారా 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.64 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 884.4 అడుగులుగా ఉంది. శ్రీశైలం గరిష్ట నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 212.9 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,631 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# నగర రోడ్లపై ప్రయాణం నరక ప్రాయం

**- చెరువులను తలపిస్తున్న నగర రోడ్లు**
**- రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మత్తులు ఏవి.?**
**- ఈ రోడ్లపై ప్రయాణించడం ఒక సాహసమే**
**- ఫ్లైఓవర్ల నిర్మాణం జరిగే సైదాబాద్ ప్రాంతంలో మరింత అద్వానంగా రోడ్లు**
**- నగర ప్రజల నడ్డి విరుస్తున్న నగర రోడ్లు**
**- డిస్క్ సమస్యలతో ఆస్పత్రుల పాలవుచున్న వాహణదారులు**
**- పాడైన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి**



**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు కొంత వరకు నిదానించినను రోడ్లపై ప్రయాణించాలంటే వాహన చోదకులు హడలి పోతున్నారు. ప్రధాన రోడ్లు సైతం గోతుల మయంగా మారడంతో ప్రయాణం నరక ప్రాయంగా మారింది. భారీ వర్షాలకు రోడ్లు పూర్తిగా కొట్టుకు పోయి పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ఈ రోడ్లపై ఆర్టీసీ బస్సులతో పాటు సొంత వాహనాలపై ప్రయాణించే వారు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికి వర్షాలు పడుతుండటంతో గోతులు మరింత పెద్దవిగా మారి తరచు ప్రమాదాలు జరుగుతుండడమే కాక వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఎల్ బి నగర్ మలక్ పేట్, కోఠి, బషీర్ బాగ్, గచ్చిబౌలి, మాదాపూర్, తార్నాక, కొండాపూర్, కూకట్‌పల్లి, మియాపూర్ ప్రాంతాలలో రోడ్లు గుంతలమయంగా మారాయి. ఇక సంతోష్ నగర్ నుండి నల్గొండ చౌరస్తా వరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనుల వల్ల సైదాబాద్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు. ఇక పోతే ఐటీ కంపెనీలు ఎక్కువగా వున్న ఈ ప్రాంతాలలో ఒకేసారి వాహనాలన్నీ రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్ సమస్యలు మరింత జఠిలమవుచున్నాయి మరోవైపు పంజాగుట్టా, సికింద్రాబాద్ మార్గాల్లో ఆరాంఘర్, మెహిదిపట్నం, లంగర్ హౌజ్ రూట్లల్లో కూడా రోడ్లు భాగా దెబ్బతిన్నాయి. ఇక ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, కాచిగూడ, హిమాయత్ నగర్, రామాంతపూర్, ఉప్పల్, ఎల్బీనగర్ ప్రాంతాలలో కూడా రోడ్లు ఆధ్వానంగా తయారయ్యాయి. ఇక మెయిన్ రోడ్ల పరిస్థితి ఇలా వుంటే గల్లీ రోడ్లు మాత్రం మరీ ఆధ్వానంగా మారి అడుగుతీసి అడుగు వెయ్యలేని పరిస్థితికి చేరుకున్నాయి. వర్షాలు తగ్గితే రెండు, మూడు రోజుల్లో ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేస్తామని, జోనల్ స్థాయిలో దెబ్బతిన్న రోడ్లను గుర్తించి పూడ్చే పనులు చేస్తున్నామని నగరవాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారులు స్పష్టం చేశారు.



## నడ్డి విరుస్తున్న నగర రోడ్డు

ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఈ రోడ్లపై తిరిగే వాహనదారులు తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుచున్నామని తెలిపారు. రహదారులపై వర్షాలకు ఏర్పడిన గుంతలకు వెంటనే మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆయా దారుల్లో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. దీనికి తోడు ఈ రహదారి ఎల్లప్పుడూ రద్దీగా ఉండడంతో ఈ రోడ్లపై ఏర్పడిన గతుకులు గుంతల వల్ల ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుచున్నట్లు వాపోతున్నారు.

అంతేకాకుండా ఈ రోడ్డుపై ప్రయాణం చేయడం వలన వాహనాలకు పదేపదే టైర్లు మార్చాల్సి వస్తోంది. పదే పదే సర్వీస్ చేయించడంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తడం వల్ల అయ్యే ఖర్చు భరించలేకున్నామని విచారం వ్యక్తం చేసారు. రోజు ప్రయాణికులను ఎక్కించుకొని తిరిగే ఆటోవాలాల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. పోలీసులను ఫోటోగ్రాఫర్లుగా మార్చి రకరకాల కారణాలతో వాహనాలకు భారీగా చలాన్ల ద్వారా డబ్బు వసూలు చేసే ప్రభుత్వ యంత్రాంగం కాస్త ఈ రోడ్ల దుస్థితిని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి ఉంటే బాగుంటుందని అసహణం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబందిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుఉంతలకు మరమత్తులు చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కమలా హ్యారిస్

**- ఉదారంగా విరాళాలు అందచేస్తున్న ప్రజలు**



**వాషింగ్టన్(ప్రశ్న న్యూస్)** :అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళ్తున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌నకు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం.డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30లక్షల మంది దాతల నుంచి 36.1కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

# కొలువుదీరిన శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఖైరతాబాద్‌లో కొలువుదీరిన శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతి నేటి నుంచి నవరాత్రుళ్లు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 70 ఏండ్ల ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రస్థానంలో తొలిసారి 70 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పైన మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. స్వామి వారికి రెండు వైపుల అయోధ్య శ్రీబలరాముడు, రాహు, కేతులతో పాటు శ్రీ లక్ష్మీ శ్రీనివాసుడు, పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలను భక్తులకు కనువిందు చేయనున్నాయి. నవరాత్రోత్సవాలకు ఉత్సవ కమిటీతో పాటు పోలీసు శాఖ, జీహెచ్ఎంసీ సకల ఏర్పాట్లు కల్పించాయి.

## తొలి పూజకు సీఎం

నేడు వినాయకచవితి సందర్భంగా స్వామి వారి విగ్రహా ప్రాణప్రతిష్ఠాపన పూజలు ఉదయం 8గంటల నుంచే ప్రారంభం కానున్నాయి. ఖైరతాబాద్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో స్వామి వారికి 75 అడుగుల కండువ, జంధ్యం, గరికమాలను సమర్పించనున్నారు. పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో అలంకరిస్తారు. కాగా, ఖైరతాబాద్ మహాగణపతికి ప్రతి ఏడాది దశాబ్దాలుగా గవర్నర్ తొలిపూజ నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతున్నది. ఈ ఏడాది మొదటి సారి సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి తొలిపూజకు హాజరుకానున్నారు. సాయంత్రం 3గంటల ప్రాంతంలో తెలంగాణ గవర్నర్ హాజరవుతారని ఉత్సవ కమిటీ తెలిపింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588